ప్రజాశక్తి

సోమవారం 29 జులై 2024

8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

కలగానే ఇల్లు !

- కృష్ణాలో మంజూరైన గృహాలు 84,823
- ఇప్పటికి పూర్తయినవి 26,094
- వివిధ దశల్లో 15,908
- అసలు మొదలవ్వని గృహాలు 42,821
- ఆకాశంలో నిర్మాణ సామాగ్రి ధరలు
- ఇంటి నిర్మాణ వ్యయం రూ.5 లక్షలు
- ప్రభుత్వ సాయం రూ.1.80 లక్షలు మాత్రమే
- కాలనీల్లో మౌలిక వసతులు కరువు

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

ప్రభుత్వ పథకాల ద్వారా స్వంతింటిని సమకూర్చుకోవాలనుకున్న పేదలు కలలు కలగానే మిగిలిపోయాయి. ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన కాలనీల్లో మౌలిక వసతులు కల్పించకపోవడం, అరకొర సాయంతో ఇల్లు కట్టుకోలేని పరిస్థితి ఏర్పడింది. దీంతో గత ప్రభుత్వ హయాంలో మూడేళ్ల క్రితం మంజూరైన లబ్దిదారుల్లో మూడోవంతు మంది గృహ నిర్మాణాలను ఇప్పటికి పూర్తి చేయలేకపోయారు. వారి కల కలగానే మిగిలిపోయింది. ఈ క్రమంలోనే నూతన ప్రభుత్వం ఇంటి నిర్మాణ సాయాన్ని పెంచి తమ స్వంతింటి కలను సాకారం చేసుకోవడానికి తోడ్పాటు ఇవ్వాలని లబ్ధిదారులు కోరుకుంటున్నారు.

400 చదరపు అడుగుల్లో చిన్నపాటి ఇల్లు నిర్మించుకోవడానికి రూ. 5 లక్షలకుపైగా వ్యయం అవుతోందని నిర్మాణరంగ నిపుణులు చెబుతున్నారు. ప్రభుత్వం లబ్ధిదారులకు ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ. 1.80 లక్షలు మాత్రమే ఆర్ధిక సాయం అందిస్తోంది. లబ్దిదారుడు ఇంటి నిర్మాణానికి రూ. 3.20 లక్షలు వరకు సమకూర్చుకోవాల్సి వస్తోంది. దీంతో లబ్ధిదారులు గృహాలు నిర్మించుకోవడానికి వెనుకంజ వేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో మంజూరైన గృహాలను పరిశీలిస్తే ఈ విషయం తేటతెల్లం అవుతుంది. జిల్లాలో స్వంత ఇంటిని నిర్మించుకోవడానికి దరఖాస్తు చేసుకున్న వారిలో 84, 823 మందిని లబ్ధిదారులుగా (మిగతా 2లో)

విజయవాడలో ఏపి రైతు సంఘాల సమన్వయ సమితి ఆధ్వర్యాన ఆదివారం కేంద్ర బడ్జెట్ ప్రతులను దహనం చేస్తున్న నేతలు.

వార్త మెయిన్‌లో

రైతుల నోట్లో మట్టికొట్టి కార్పొరేట్లకు దోచిపెట్టే బడ్జెట్

కేంద్ర బడ్జెట్ ప్రతుల దగ్ధం కార్యక్రమంలో వడ్డే శోభనాద్రీశ్వరరావు

రూ.220 కోట్లతో ఇంటింటికీ తాగునీరు

- మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

జలజీవన్ మిషన్ ద్వారా రూ.220 కోట్ల వ్యయంతో ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, కృష్ణాజిల్లాలో వివిధ అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద మొత్తంలో నిధులను వెచ్చిస్తోందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. ఆదివారం నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ప్రజల నుండి ఆయన అర్జీలను స్వీకరించారు. ప్రతి ఒక్కరి సమస్యను ఓపిగ్గా ఆలకించిన ఆయన వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ ప్రజాదర్బార్‌లో సుమారు 250 అర్జీలను స్వీకరించామని, వాటిల్లో తక్షణమే పరిష్కరించే సమస్యలపై సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడామన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కొన్ని చోట్ల నారుమళ్లు మునిగిపోయి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని, మరలా నారుమళ్లు పోసుకునేందుకు ఉచితంగా విత్తనాల పంపిణీకి చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు సూచించామన్నారు. కాలువల్లో పెద్ద ఎత్తున పేరుకుపోయిన తూటుకాడ, గుర్రపుడెక్క తొలగింపునకు వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలిచ్చామన్నారు. కృష్ణా జిల్లాలోని ఏడు నియోజకవర్గాలకు మంజూరైన దాదాపు రూ.160 కోట్ల ఉపాధి హామీ నిధులతో గ్రామాల్లోని (మిగతా 2లో)

విజృంభిస్తున్న విష జ్వరాలు

- కిటకిటలాడుతున్న ప్రభుత్వాసుపత్రులు
- పల్లెల్లో అపరిశుభ్ర వాతావరణం
- ప్రబలుతున్న వ్యాధులు

ప్రజాశక్తి-తిరువూరు

తిరువూరు నియోజవర్గంలో విష జ్వరాలు విజృంభిస్తున్నాయి. వ్యాధి తీవ్రతతో పల్లెలతో పాటు పట్టణాల్లోనూ రోగులు మంచం పడుతున్నారు. వర్షాలు కురుస్తున్న ప్రస్తుత తరుణంలో పల్లెల్లో అపరిశుభ్ర వాతావరణం నెలకొని వ్యాధులు ప్రబలుతున్నాయి. మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ రోగులతో ప్రభుత్వాసుపత్రులు కిటకిటలాడుతున్నాయి. జలుబు, దగ్గు, జ్వరం, ఒళ్లు, గొంతు నొప్పి లక్షణాలతోనూ ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఆర్థిక స్తోమత ఉన్న వాళ్లు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయిస్తుండగా పేద, మధ్యతరగతి ప్రజలు ప్రభుత్వాసుపత్రులకు క్యూ కడుతున్నారు. నియోజకవర్గ కేంద్రమైన తిరువూరులోని వైద్య విధాన పరిషత్ ఏరియా ఆసుపత్రిలో పలు వార్డులు రోగులతో కిటకిటలాడుతున్నాయి. తిరువూరు, గంపలగూడెం, విస్సన్నపేట,

తిరువూరు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న జ్వర బాధితులు

ఎ.కొండూరు మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన రోగులతో పాటు తిరువూరు పట్టణంలోని వివిధ కాలనీలకు చెందిన జ్వర పీడితులు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆదివారం ఒక్కరోజే పురుషులు 31 మంది, మహిళలు 25 మంది జ్వరం, ఒంటి నొప్పులతో బాధ పడుతూ ఆసుపత్రిలో చేరారు. శనివారం 70 మంది ఆసుపత్రిలో చేరగా రోజు 400 ఓపి ఉంటుందని సిబ్బంది తెలిపారు. ఓపీకి వచ్చే వారిలో సగం మందికి పైగా సీజనల్ వ్యాధులతో ఇబ్బంది పడుతున్న వారే ఉంటున్నారని చెప్పారు. తిరువూరు పట్టణంలోని కొన్ని ప్రైవేటు ఆసుపత్రుల్లో ప్లేట్లెట్స్ తగ్గాయని, 50 వేలు కూడా లేవని ఇది కచ్చితంగా డెంగ్యూ జ్వరమేనని చెబుతుండటంతో రోగులు (మిగతా 2లో)

మచిలీపట్నం గిలకలదిండి వద్ద సముద్రంలో దొరికిన టేకు చేప

వార్త మెయిన్‌లో

మత్స్యకారుల వలకు చిక్కిన టన్నున్నర టేకు చేప

రేషన్ అక్రమాలపై నిఘా

- కార్డుదారులందరికీ అందుబాటులో రేషన్ సరుకులు
- ఎన్‌టిఆర్ జిల్లా డిఎస్‌ఓ మోహన్‌బాబు

ప్రజాశక్తి-విజయవాడ

రేషన్ పంపిణీని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అక్రమాలపై గట్టి నిఘా ఉంచామని ఎన్‌టిఆర్ జిల్లా సివిల్ సప్లై అధికారి (డిఎస్‌ఓ) జి.మోహన్‌బాబు తెలిపారు. తెల్లరేషన్ కార్డుదారులందరికీ బియ్యంతో పాటు ఇతర నిత్యావసర సరుకుల పంపిణీ సక్రమంగా జరిగే విధంగా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ఎన్‌టిఆర్ జిల్లాలో సివిల్ సప్లై విధానం, దాని అమలు తదితర అంశాలపై డిఎస్‌ఓ 'ప్రజాశక్తి'కి ప్రత్యేక ఇంటర్వ్యూనిచ్చారు.

ప్రశ్న: సివిల్ సప్లై విధానం అమలు ఎలా జరుగుతుంది?

విజయవాడ సిటీతో పాటు ఎన్‌టిఆర్ జిల్లాలో సివిల్ సప్లై సరుకులు ప్రతి కార్డుదారుడికి అందే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. విజయవాడ సిటీలో ప్రతి సర్కిల్ పరిధిలో నిఘా ఏర్పాటు చేయడంతో పాటు జిల్లాలో కూడా అదే విధంగా పర్యవేక్షణ చేయడం జరుగుతుంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఈ వ్యవస్థను నిర్వహించడం జరుగుతుంది.

ప్రశ్న: జిల్లాలో కార్డులు ఎన్ని ఉన్నాయి?

విజయవాడ సిటీతో పాటు ఎన్‌టిఆర్ జిల్లాలో 5,97,815 తెల్లరేషన్ కార్డులున్నాయి. (మిగతా 2లో)

రాజధాని నిర్మాణంలో ప్రభుత్వం వాస్తవ దృక్పథంతో ఉండాలి

ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి-తాడేపల్లి

రాజధాని అమరావతి నిర్మాణంలో ప్రభుత్వం వాస్తవిక దృక్పథంతో ఉండాలని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు ఉద్ఘాటించారు. ఆదివారం తాడేపల్లిలో రాజధాని నిర్మాణం, జరుగుతున్న తీరు, జరగాల్సిన పద్ధతిపై విస్తృత సమావేశం ప్రజాశక్తి కార్యాలయంలో విజ్ఞాన కేంద్రం తాడేపల్లి బాధ్యులు గాదె సుబ్బారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ 2014లో రాష్ట్రం విడిపోయిన తరువాత అధికారంలోకి వచ్చిన టిడిపి శాశ్వత భవనాలు నిర్మించి ఉండాల్సిందన్నారు. 33,500 ఎకరాలు రాజధానికి భూమలిచ్చిన రైతులకు పూర్తిగా న్యాయం జరగ లేదని చెప్పారు. శాసనసభ, శాసనమండలి, రాజభవన్, సచివాలయం, ఉద్యోగుల భవనాల నిర్మాణాలు చేపట్టి ఉండాల్సిందని పేర్కొన్నారు. ఈ నిర్మాణాలు కేంద్రం నిధులు ఇవ్వాలని విభజన ఆంధ్రప్రదేశ్ చట్టంలో స్పష్టంగా పేర్కొనబడిందని చెప్పారు. ప్రధాన మంత్రి మోడీ రాజధాని నిర్మాణానికి చెంబుడు నీళ్లు గుప్పెడు మట్టి ఇచ్చి తీవ్ర అన్యాయం చేశారని, ప్రశ్నించాల్సిన అధికార, ప్రతిపక్ష పార్టీలు తమ ప్రయోజనాల కోసం మిన్నకుండిపోయాయని విమర్శించారు. దీని వల్ల ఏపి ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందని చెప్పారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే పారిశ్రామీకరణ ద్వారానే అభివృద్ధి చెందుతుందని, హైదరాబాద్, రాష్ట్రంలోని విశాఖపట్నం

ఆ విధంగానే అభివృద్ధి జరిగిన విషయాన్ని గుర్తు చేశారు. విశాఖ అభివృద్ధికి స్టీల్ ప్లాంట్ ప్రముఖ పాత్ర పోషించిందని చెప్పారు. రాష్ట్రం విడిపోయిన తరువాత ఒక్క భారీ పరిశ్రమ కూడా రాష్ట్రానికి అటు టిడిపిగానీ, ఇటు వైసిపిగానీ తీసుకురాలేకపోయాయని చెప్పారు. దీని వల్ల అభివృద్ధి ఎండమావిగానే మారిందన్నారు. ప్రస్తుత సిఎం చంద్రబాబు శ్వేతపత్రాల రూపంలో విడుదల చేసిన వాటిలో గత ప్రభుత్వం చేసిన విధ్వంసాన్ని మాత్రమే చెబుతున్నారని తెలిపారు. తాము రాబోయే ఐదు సంవత్సరాల్లో ఏం చేస్తామో, 2014 నుంచి 2019 వరకు ఏం చేశామో మాత్రం చెప్పడంలేదని విమర్శించారు. స్విస్ ఛాలెంజ్, సింగపూర్ పేర్లతో అభివృద్ధి జరగదని స్పష్టం చేశారు. కేంద్ర బడ్జెట్‌లో ప్రకటించిన 15 వేల కోట్లు అప్పుగా ఇవ్వడం ఘనంగా చెప్పుకోవడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆదే సొమ్మును కేంద్రం గ్రాంటుగా ఇస్తే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని చెప్పారు. గత జగన్ ప్రభుత్వంలో మూడు రాజధానుల పేరుతో ప్రపంచంలో ఎక్కడా లేని నినాదాన్ని ఎత్తుకుని రాష్ట్రానికి అభివృద్ధి లేకుండా చేశారని విమర్శించారు. ఇందులో టిడిపి, వైసిపి దొందూ దొందేనని ఎద్దేవా చేశారు. శాసనమండలి రద్దుకు కూడా తీర్మానం చేసి జగన్ తన ప్రకోపాన్ని ప్రదర్శించారని తెలిపారు. ఇప్పుడు అధికారంలో టిడిపి ప్రభుత్వమైనా పర్మినెంట్ పాలనా భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికీ రాజధానిలోని హైకోర్టు న్యాయమూర్తులతో సహా ప్రముఖులు విజయవాడ ప్రైవేటు హోటళ్లల్లో ఉండటం ఆందోళనకరమన్నారు. రాజధాని ఉద్యోగులకు, ప్రముఖులకు పక్కా భవనాలు వెంటనే నిర్మించాలని కోరారు. నిర్మాణంలో ఉన్న భవనాలను పూర్తి చేయాలన్నారు. రైతాంగానికి భూములు డెవలప్‌మెంట్ చేసి ప్లాట్లు వెంటనే కేటాయించాలని కోరారు. నష్టపోయిన రైతాంగానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికులకు ఇప్పుడిస్తున్న పింఛను రెట్టింపు చేయాలని కోరారు. రాజధాని నిర్మాణం జరగాలంటే 47 వేల కోట్ల రూపాయలు ప్రస్తుతం అవసరమని చెప్పారు. కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం రాష్ట్రంలోని టిడిపిపై ఆధారపడి నడుస్తున్న నేపథ్యంలో కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చి నిధులు సాధించి రాజధానిని అభివృద్ధి చేయాలని సూచించారు. ముందుగా వక్తలను విజ్ఞాన కేంద్రం బాధ్యులు ఎస్.వెంకట్రావు వేదికపైకి ఆహ్వానించారు.

మొదటిపేజీ తరువాయి

కలగానే ఇల్లు !

గుర్తించారు. గృహాలు మంజూరై మూడేళ్లవుతున్నా ఇప్పటికి 26,094 మంది మాత్రమే స్వంతింటిని నిర్మించుకోగలిగారు. 58, 729 మంది గృహ నిర్మాణాలు ముందుకు సాగడం లేదు.

కాలనీల్లో మౌలిక సదుపాయాలు కరువు

గత ప్రభుత్వం సకల సదుపాయాలతో కొత్తగా ఊళ్లను నిర్మిస్తున్నామని చెబుతూ భారీగా భూములు సేకరించింది. జిల్లాలో 699 లేఔట్లు ఏర్పాటు చేసింది. దీనిలో గ్రామీణ ప్రాంతాల వారికి సెంటున్నర, పట్టణ ప్రాంతాల వారికి సెంటు చొప్పున ఇళ్లల నిర్మించుకోవడానికి పట్టాలు మంజూరు చేసింది. తర్వాత రిజిస్ట్రేషన్ చేసింది. ఇప్పటికి 131 లే అవుట్లలో మెరకపనులు, 120 లే అవుట్లలో అప్రోచ్ రోడ్లు, కల్వర్టులు, 25 లే అవుట్లలో అంతర్గత రహదారులు నిర్మించాల్సి ఉంది. దీనికి అవసరమైన నిధులు గత ప్రభుత్వం కేటాయించలేదు. కనీస మౌలిక వసతులు లేని ఈ కాలనీల్లో గృహ నిర్మాణానికి లబ్ధిదారులు ముందుకు రావడం లేదు. నూతన ప్రభుత్వం కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు నిధులు కేటాయించాల్సి ఉంది.

రూ.220 కోట్లతో ఇంటింటికీ తాగునీరు

రహదారులు, డ్రైనేజీలు, శ్మశానవాటికలకు కాంపౌండ్ వాల్స్ పూర్తిస్థాయిలో నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. మచిలీపట్నం నగరంలోని మురుగు కాలవల్లో పూడుకుపోయిన సిల్ట్ తొలగించడంతో పాటు డ్రైనేజీలకు మరమ్మతులు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.1.60 కోట్ల నిధులను మంజూరు చేసిందన్నారు. రాబోయే రోజుల్లో నగరంలో మురుగునీరు నిలబడకుండా ఉండేలా మాస్టర్ ప్లాన్‌ను రూపొందించేందుకు ఇటీవల ఢిల్లీ ప్రతినిధుల బృందం పర్యటించిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, స్థానిక నాయకులు బండి రామకృష్ణ, మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్ గోపు సత్యం తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శనీయులు మాజీ ఐఎఎస్ శంకరన్

- జయంతి, వర్ధంతులు ప్రభుత్వమే నిర్వహించాలి
- సిఎంఒ ప్రధాన కార్యదర్శికి మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ విజ్ఞప్తి

ప్రజాశక్తి-విజయవాడ

ఆదర్శ మాజీ ఐఎఎస్ అధికారి ఎస్ఆర్ శంకరన్ జయంతి, వర్ధంతి కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహించాలని ఎస్ఆర్ శంకరన్ మెమోరియల్ కమిటీ కన్వీనర్, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కార్యాలయం (సిఎంఒ) ప్రధాన కార్యదర్శి ముద్దాడ రవిచంద్రకు ఆయన ఆదివారం వినతిపత్రం అందజేశారు. ఉన్నత అధికారిగా ఎస్ఆర్ శంకరన్ జీవిత ప్రస్థానం తెలుగు రాష్ట్రాల్లోని అందరికీ అవగతమేనని తెలిపారు. ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటీ తదితర బడుగు వర్గాల సంక్షేమానికి తన జీవిత కాలమంతా త్యాగం చేశారని పేర్కొన్నారు. బ్రాహ్మణ కులంలో జన్మించినప్పటికీ నిరాడంబరతను, ఉన్నత విలువలను ఆచరించారని తెలిపారు. ఎంతోమంది అధికారులకు, ఉద్యోగులకు, అన్ని రాజకీయ పార్టీల వారికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. పేదల సంక్షేమానికి, అభివృద్ధికి తన జీవితాన్ని అర్పించి, భావితరాలకు తన ఉద్యోగ ధర్మం మార్గదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. అలాంటి శంకరన్‌ను స్మరించుకోవడం మన బాధ్యతని, భావితరాలకు ఆయన ఆదర్శ జీవితాన్ని తెలియజేయాల్సిన అవసరముందని పేర్కొన్నారు. శంకరన్‌ను సామాన్యమైన వ్యక్తిగా, ఉద్యోగిగా చూడవద్దని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం సానుకూల నిర్ణయంతో ప్రకటన చేస్తే లక్షలాదిమంది అధికారులు, ఉద్యోగులు, గిరిజనులు, దళితులు, ముస్లింలు, వెనుకబడిన కులాలవారు, సకల ప్రజలు ఎంతో ఆనందిస్తారని, తెలంగాణకు కూడా మార్గదర్శకం అవుతుందని జల్లి విల్సన్ తెలిపారు.

రేషన్ అక్రమాలపై నిఘా

ప్రశ్న: ప్రతి నెలా బియ్యం ఎలాట్‌మెంట్ ఎంత?

జిల్లా వ్యాప్తంగా 86,600 క్వింటాళ్ల బియ్యం పంపిణీ జరుగుతుంటుంది.

ప్రశ్న: సరుకుల పంపిణీ వాహనాలు ఎన్ని పని చేస్తున్నాయి?

జిల్లా మొత్తంగా ఇంటింటికీ సరుకు సరఫరా చేసేందుకు గత ప్రభుత్వ కాలంలో ఏర్పాటు చేసిన 374 వాహనాలు పని చేస్తుండగా, ఒక్క విజయవాడ సిటీలోనే 107 వాహనాలు నడుస్తున్నాయి.

ప్రశ్న: డీలర్లు ఎంత మంది ఉన్నారు?

జిల్లా వ్యాప్తంగా 957 మంది ఉన్నారు.

ప్రశ్న: పంచదార ఎలాట్‌మెంట్ ఎంత?

విజయవాడ సిటీతో పాటు జిల్లా వ్యాప్తంగా 5,98,896 కిలోలు.

ప్రశ్న: ఇటీవల కాలంలో రేషన్ కార్డులు ఎప్పుడు పంపిణీ చేశారు?

గత ప్రభుత్వ కాలంలో 2021లో రేషన్‌కార్డులు కొత్తవి కొన్ని మంజూరు చేశాం.

ప్రశ్న: పంచదార ఈ నెలలో పంపిణీ జరిగిందా?

ఈ నెలలో పంచదార పంపిణీ ఆగింది. ఎలాట్‌మెంట్ లేనందున పంపిణీ చేయలేకపోయాం.

ప్రశ్న: రేషన్ అక్రమాలపై ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు?

.సివిల్ సప్లై సరుకు సక్రమంగానే పంపిణీ జరుగుతుంటుంది. సరుకు తూకాల దగ్గర నుంచి కార్డుదారులకు సరుకు అందడానికి వీలుగా ఎప్పటికప్పుడు నిఘా పెంచడం జరుగుతుంది. నూతన ప్రభుత్వం వచ్చిన తరువాత సివిల్‌సప్లై మినిస్ట్రర్ ఈ జిల్లాను కూడా విజిట్ చేశారు. తమ శాఖామంత్రి మంత్రి ఇచ్చిన ఆదేశాల మేరకు నాణ్యమైన సరుకుతో పాటు ఎటువంటి అవకతవకలు జరగకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

ప్రశ్న: కేసులు ఏమైనా నమోదయ్యాయా?

సరుకు అక్రమంగా తరలించే క్రమంలో నిఘా పెంచి నిందితులను అదుపులోకి తీసుకొని వారిపై కేసులు కూడా నమోదు చేయించడం జరిగింది. 2023లో 153, 2024లో 79 కేసులు నమోదయ్యాయి. పట్టుబడిన వారి వద్ద నుంచి అపరాధ రుసుం రూపంలో ఈ ఏడాదిలో 1110 క్వింటాళ్లు ఒక సారి, 4500 క్వింటాళ్ల మరొకసారి డిస్పోజ్ చేయడం జరిగింది.

విజృంభిస్తున్న విష జ్వరాలు

భయాందోళన చెందుతున్నారు. దీంతో అప్పులు చేసి వైద్యం చేయించుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. తిరువూరు ప్రభుత్వాసుపత్రిలో ఎలీషా టెస్ట్ లేదని, విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలోనే ఉందని, మెరుగైన వైద్యం కూడా అక్కడే చేస్తారని చెప్పి వైద్యులు పంపుతున్నారు.

పారిశుధ్య పనులకు నిధుల కొరత

పారిశుధ్య నిర్వహణ సరిగ్గా లేకపోవడం వల్ల దోమల బెడద పెరిగిపోయింది. ఫలితంగా పల్లె, పట్టణం, పేద ధనిక అనే తేడా లేకుండా ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారు. దీనికి తోడు గ్రామాల్లో, పట్ట ణంలో పారిశుధ్య పనులు నామమాత్రంగానే కొనసాగుతున్నాయి.

రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

మురుగు కాలువల పూడిక తీయాలన్నా, దోమల మందు పిచికారి చేయాలన్నా, బ్లీచింగ్ చల్లాలన్నా పంచాయతీలలో నిధులు లేకపోవడంతో అధికారులు, వైద్య సిబ్బంది సతమతమవుతున్నారు. ఓ పక్క జిల్లా కలెక్టర్ జ్వరాల బారిన పడకుండా ప్రజలను కాపాడాలని కిందిస్థాయి ఉద్యోగులకు ఆదేశాలిస్తున్నారు. అందుకు అయ్యే డబ్బులు ఎక్కడ నుంచి వారికి వస్తాయనే ఆలోచన వారికి ఎందుకు ఉండటంలేదని పలువురు సర్పంచులు ప్రశ్నిస్తున్నారు. అప్పులు చేసే పరిస్థితి తమ దగ్గర లేదని సర్పంచ్‌లతో పాటు పంచాయతీ కార్యదర్శులు కూడా పెదవిరుస్తున్నారు. మరో వైపు వ్యాధులు ప్రబలుతున్న వేళ అన్నీ జాగ్రత్తలు పాటించాలని ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు ప్రజలకు సూచిస్తున్నారు. వేడి ఆహారం తీసుకోవడం, పరిస రాలు శుభ్రంగా ఉంచుకోవడం, నీళ్ల నిల్వ ఉండకుండా చూసుకోవటం లాంటి జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు.

IN THE COURT OF THE HON'BLE II JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT HYDERABAD
O.S.NO.835 OF 2023

Between: Union Bank of India, (erstwhile Andhra Bank merged in UBI) Credit Card Division, Koti, Hyderabad, represented by the Manager ...Plaintiff

And

Smt. Nagamani Kanithi, W/o. Sri K.B.Prasad, aged about 57 years, Occ: Business, Lakshmi Ganapathi Sweets R/oD.No. 5-6-43/2, Shaik Mohammed Saheb Street, Lambadipet, Near Gahdhi Bomma, Vijayawada-520001 ...Defendant

The plaintiff filed the above numbered suit against you, for recovery of Rs.1,10,004.14ps. (Rupees One Lakh Ten Thousand Four And Fourteen Paise Only) with subsequent interest @ 2.95% per month compounded monthly and service charges from date of suit till realisation and costs and the same stands posted to 06-08-2024 for your appearance in person or through duly appointed Advocate at 10-30A.M and if you fail to so appear, the matter will be decided on merits, in your absence.

BY ORDER OF THE COURT
Sd/- (S.VIKRAMADITYA BABU)
Counsel for the Plaintiff
H.No.16-11-16/T/5, West Prasanthnagar Colony, Moosarambagh, Hyderabad-500036

వేతనాలు రాక కార్మికుల ఇబ్బందులు

• మూడు నెలల నుంచి ఎదురుచూపులు • అప్పులతో సతమతం

ప్రజాశక్తి- గన్నవరం : గ్రామ పంచాయతీల్లో పారిశుద్ధ్య పనులు చేస్తున్న కార్మికులకు ఆకలి కేకలు తప్పడం లేదు. మూడు నెలలుగా వేతనాలు ఇవ్వకపోవడంతో అప్పులతో కాలం గడుపుతున్నారు. ప్రభుత్వాలు మారినా తమకు కష్టాలు తప్పడం లేదని అంటున్నారు. నెల తరబడి వేతనాలు రాకపోవడంతో చిల్లర దుకాణాల్లో అప్పులు పెరిగిపోయి వాటిని తీర్చ డానికి నూటికి ఐదు రూపాయలకు అప్పులు చేస్తున్నారు. ఎప్పటికైనా ప్రభుత్వం కనికరించి కార్మికులను పర్మినెంట్ చేయకపోతా యంటా అన్న ఆశతో ముందుకు సాగు తున్నారు. గన్నవరం మండలంలో 21 పంచాయతీలు న్నాయి. వాటిలో పారిశుద్ధ్య, నీటి సరఫరా, కరెంట్ రిపేర్లకు మొత్తం 200 మంది పనులు చేస్తున్నారు. కాంట్రాక్టు పద్ధతిలో నెలకు రూ.6 వేలు వేతనం ఇచ్చేలా ఒప్పందం కుదుర్చారు. నెల వారిగా వేతనాల బిల్లు పెట్టి పంచాయతీ కార్యదర్శులు నిధులు డ్రా చేసి వారికి ఇవ్వాలి. ఇంత వరకు బాగానే ఉన్నా.. వేతనాలు మూడు నుంచి ఐదు నెలలకోసారి వస్తుండటంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఒక్కో కార్మికుడికి సగటు ఐదు నెలలకు రూ. 30 నుంచి రూ.40 వేలు రావాలి. మూడు నెలలకు రూ.18 వేలు దాకా ఇవ్వాల్సి ఉంది. పంచాయతీల్లో నిధులున్నా ఇవ్వడం లేదనే వాదనుంది. ప్రభుత్వం కొత్త విధానం పెట్టడంతో డబ్బులు డ్రా చేయడం పెద్ద సమస్యగా మారిందని అంటున్నారు. ప్రత్యేక అధికారుల పాల నలో అన్నీ అవస్థలే అన్న మాట వినిపిస్తోంది. వేల్లో వేతనాలు పెండింగ్ పడటంతో కార్మికుల బాధ వర్ణాతీతంగా ఉంది. మైనర్ పంచా యతీల్లో పనులు చేసే వాళ్ల మరింత ఇబ్బంది పడుతున్నారు. సామాన్య కుటుంబాలకు చెం దిన వారే కాంట్రాక్టు పనులు చేస్తున్నారు. ప్రభుత్వం ఇస్తున్న కిలో రూపాయి బియ్యం పోను మిగిలిన ఖర్చులన్నీ బయట కొనుగోలు చేయాల్సి ఉంది. కూరగాయలు, సరుకుల ధరలు పెరగడంతో కొనుగోలుకు అగచాట్లు పడుతున్నారు. ఇంట్లో పిల్లలను ఇబ్బంది పెట్టకూడదని అప్పులు తెచ్చి పెడుతున్నారు. మాత్రం బాధలు ఎవరికీ పట్టడం లేదని వాపోతున్నారు. ఇప్ప టికైనా ప్రభుత్వం వెల వారిగా వేతనాలు చెల్లించడానికి సానుకూలంగా స్పందించాలని కోరు తున్నారు.

దుర్గంధంలో పనులు చేస్తున్నాం: రాము

దుర్గంధంలో పనులు చేస్తున్నాం. తాము చేసే పనులు ఇంకెవరూ చేయలేరు. అయినా వేత నాలు సక్రమంగా ఇవ్వడం లేదు. ఆరోగ్య సమస్యలొస్తే ఆసుపత్రికి వెళ్లే పరిస్థితి లేదు. చేతి లో చిల్లి గవ్వ లేక ప్రభుత్వ ఆసుపత్రికి వెళ _న్నాం. వేతనాలు నెలవారీగా ఇస్తే ఇబ్బందులు ఉండవు.

నెల వారీగా వేతనాలు ఇస్తే ఇబ్బంది ఉండదు: శ్రీనివాసరావు

ప్రభుత్వం నెలవారిగా వేతనాలు చెల్లిస్తే తమకు ఇబ్బంది ఉండదు. నిత్యావసర వస్తువుల ధరలు పెరగడం తప్ప తగ్గడం లేదు. ఆధరలకు అనుగుణంగా వేతనాలు పెంచడం లేదు. దీంతో అప్పులే మిగులుతాయి.

ఏడుగురు జూదరుల అరెస్టు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం సూరంపల్లి గ్రామ పరిధిలోని మామిడి తోటల్లో రహస్యంగా సాగుతున్న పేకాట శిబిరంపై ఆదివారం గన్నవరం పోలీసులు దాడి చేశారు. ఏడుగురు జూదరులను పట్టుకుని 4,130 రూపాయలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై శివప్రసాద్ తెలిపారు.

వికలాంగుల చట్టం అమలు చేయాలని వినతి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : రాష్ట్రంలో వికలాంగులకు 2016 చట్టం పూర్తిస్థాయిలో అమలు చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో ఆదివారం ప్రజా దర్బార్ లో మంత్రి కొల్లు రవీంద్రకు వినతిపత్రం అందజేశారు. వికలాంగులకు కూటమి కొత్త ప్రభుత్వం పెన్షన్లు పెంచి వారిని ఆదుకున్నందుకు ధన్య వాదాలు తెలిపారు. అదే విధంగా వారికి ఉపాధి అందడంలేదని, బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేసేలా చర్యలు తీసుకోవాలని, ఒంటరి వికలాంగులకు రేషన్ కార్డులు ఇవ్వాలన్నారు. అలాగే నామినేటెడ్ పోస్టుల్లో వికలాంగులను నియమించాలన్నారు.ప్రభుత్వ షాపింగ్ కాంప్లెక్స్ ల్లో, రైతు బజార్లలో షాపులు కోటా ప్రకారం వికలాంగులకు కూడా ఇవ్వాలన్నారు.అదేవిధంగా నిరుద్యోగ భతి విషయంలో దివ్యాంగులకు వయస్సు సడలింపు ఇవ్వాలన్నారు.అలాగే అర్హత కలిగిన వికలాంగులకు ఇళ్ళు నిర్మించి యివ్వాలని విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ఎన్ పి ఆర్ డి.జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జన్ను లక్ష్మణ్ ఎన్ఎస్ నారాయణ, సభ్యులు శంకర్,నాగబాబు ,శివలు ఉన్నారు.

ఎంఎల్ఎలు బోడే ప్రసాద్, యార్లగడ్డ వెంకట్రావును సత్కరిస్తున్న దృశ్యం

తుమ్మూరు ట్రస్ట్ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి ఉయ్యూరు : బోళ్లపాడు గ్రామం తుమ్మూరు పిచ్చిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం విద్యార్థులకు స్కాలర్షిప్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ సభ్యురాలు గంగారత్నం మాట్లాడుతూ కొన్నేళ్లగా విద్యార్థులను ప్రోత్సహిం చేందుకు తుమ్మూరు పిచ్చిరెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో స్కాలర్షిప్ పంపిణీ చేయడం సంతోషకరమన్నారు. స్కాలర్షిప్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. తుమ్మూరు పిచ్చిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తుమ్మూరు వంశీకృష్ణారెడ్డి జ్ఞాపకార్థం ఈ పంపిణీ స్కాలర్షిప్లను ప్రతి ఏడాది అర్హులైన విద్యార్థులకు సుమారు లక్ష రూపాయల వరకు పంపిణీ చేస్తూ తమ ట్రస్టు ద్వారా సేవా కార్యక్రమాలు అందిస్తున్నామని ట్రస్ట్ చైర్మన్, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు తుమ్మూరు నాగేశ్వర రెడ్డి తెలిపారు. స్కాలర్షిప్ పంపిణీ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

కొండాలమ్మను దర్శించుకున్న యాత్రికులు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని వేమవరం గ్రామంలో ఉన్న శ్రీ కొండలమ్మ అమ్మవారిని యాత్రికులు అధిక సంఖ్యలో ఆదివారం దర్శించు కున్నారు. సుమారు 25 వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని అమ్మవారికి పాల పొంగళ్ళు సమర్పించి వారి యొక్క మొక్కుబడులు తీర్చుకున్నారు. అమ్మవారి దేవస్థానానికి విచ్చేసిన యాత్రలకు ఏ విధమైన అసౌకర్యములు కలగకుండా దేవస్థాన కార్యనిర్వాహణాధికారి కానూరు సురేష్ బాబు ఏర్పాట్లు పరిశీలించారు.

సుబ్బారావు మృతికి పలువురు నివాళి

అంత్యక్రియల్లో పాల్గొన్న ఎంఎల్ఎ కుమార్ రాజా

ప్రజాశక్తి-కోడూరు : జిల్లా టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మాచవరపు ఆదినారాయణ తండ్రి పిట్టలంక గ్రామ టిడిపి నాయకులు సుబ్బారావు వృద్ధాప్యంతో శనివారం మృతి చెందారు. సుబ్బారావు మృతదేహాన్ని ఆదివారం పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా సందర్శించి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సుబ్బా రావు అంతిమయాత్రలో పాల్గొన్నారు. వీరితోపాటు అవనిగడ్డ నియోజకవర్గ జనసేన నాయకులు మండలి వెంకట్రాం, కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత పాల్గొని నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు దిరిశం వెంకట్రావు,నాయకులు తానంకి చంటి, చీరాల తుఫాన్, బలుసుపల్లి రత్నకుమార్, గరికిపాటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

పంట కాలువలో పూడికతీత పనులు

ప్రజాశక్తి-చల్లపల్లి : రైతులకు సాగునీరు సక్రమంగా సరఫరా చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఇరిగేషన్ శాఖ డీఈఈ రావెళ్ల రవికిరణ్ తెలిపారు. ఆదివారం చల్లపల్లి మండలం వక్కలగడ్డలో ఐదో నెంబర్ యార్లగడ్డ బ్రాంచ్ ఛానల్ పంట కాలువలో మట్టి పూడికతీత పనులు ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టారు. ఐదో నెంబర్ యార్లగడ్డ బ్రాంచ్ ఛానల్ పంట కాలువను గత మూడేళ _గా పూడిక తీయకపోవటంతో 2,500 ఎకరాల ఆయకట్టు కలిగిన ప్రధాన పంట కాలువ పంట బోదులా మారిపోయింది. ఈ సమస్యను ఆయకట్టు రైతులు ఇటీవల అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన సూచనల ప్రకారం ఇరిగేషన్ శాఖ డీఈఈ రవికిరణ్ పర్యవేక్షణలో ఐదో నెంబర్ యార్లగడ్డ బ్రాంచ్ ఛానల్ పూడికతీత పనులు చేపట్టారు. తమ పంట కాలువ అభివృద్ధి చెందటంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.

పూడికతీత పనులు చేస్తున్న దృశ్యం

ఉయ్యూరులో యార్లగడ్డకు స్వాగతం

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరు, పరిసర గ్రామాల ప్రజల ఆదరాభిమానాలు ఎన్నటికీ మరువలేనివని గన్నవ రం నియోజకవర్గ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. తొలిసారి ఉయ్యూరు వచ్చిన వెంకట్రావుకు ఉయ్యూరు, మండల పరిధి గ్రామాలలో ఆదివారం ఘనస్వాగతం లభించింది. సార్వత్రిక ఎన్నికల్లో గన్నవరం ఎమ్మెల్యే కూటమి అభ్యర్థిగా ఘనవిజయం సాధించిన్రీ తరువాత ఆయన స్వగ్రామం పమిడిముక్కల మండలం పెనుమత్సకు మొట్టమొదటి సారిగా వెళుతున్న సందర్భంగా ఉయ్యూరు, గండిగుంట, చినఓగిరాల వద్ద పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాదు, కూటమి నాయకులు, పార్టీ శ్రేణులు, అభిమానులు ఆదివారం అపూర్వ స్వాగతం పలి కారు. ఉయ్యూరు వెంకటేశ్వరటాకీ స్ వద్ద మేడిమస్తానావు, చినఓగిరాల సెంటర్లో మండల పార్టీ అధ్యక్షుడు యెనిగళ్ల కుటుంబరావు, తోట్లవల్లూరు మండల టీడీపీ నా యకుడు వీరపనేని శివరామ్, గండిగుంట సెంటర్ వల్లభనేని నాగభూషణరావు, దండమూడి రాంబాబు, టీడీపీ శ్రేణులు పూలదండలతో స్వాగతం పలికారు.

సొంత గ్రామంలో ఘన స్వాగతం

ప్రజాశక్తి-పమిడిముక్కల : పెన్నుముచ్చు గ్రామాభివృద్ధి కట్టుబడి ఉన్నానని గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. ఆదివారం యార్లగడ్డ తన సొంత గ్రామమైన పమిడిముక్కల మండలంలోని పెనమచ్చకు వచ్చారు. ఈసందర్భంగా టిడిపి నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సుపరిపాలన కొనసాగిస్తామని అన్నారు. పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందేవిధంగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నాదెండ్ల సుబ్రహ్మణ్యం, పరస శిలువే బాబు, పల్లి శ్రీను, బోలో లక్ష్మీనారాయణ, రామారావు, మైనేని నరేంద్ర,ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-మొవ్వ : రోటరీ క్లబ్ కూచిపూడి 2024-25 నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం రవి ప్రకాష్ సిలికానాంధ్ర సాయి ఆరోగ్య హాస్పిటల్లో ఆదివారం జరిగింది. ముఖ్యఅతిథిగా అసిస్టెంట్ గవర్నర్ అసలేటి జ్యోతి అధ్యక్షతన ప్రమాణ స్వీకారం జరిగింది. రోటరీ క్లబ్ అధ్యక్షునిగా కోనేరు. మంజు నాథ్ , వైస్ ప్రెసిడెంట్ కొండవీటి. అమర బాలేశ్వరరావు, సెక్రటరీ చిగురు పాటి. కష్ణారావు, జాయింట్ సెక్రెటరీ వీర బత్తిన.రవిబాబు, ట్రెజరర్ పిన్నమనేని గోపాలకష్ణ, సర్వీస్ ప్రాజెక్ట్ చైర్ బి. వి. ఆర్ .ఎస్ .సాయి, మెంబర్ షిప్ చైర్ డివి. శ్రీరంగాచార్యులు, రోటరీ ఫౌండేషన్ చైర్ జొన్నలగడ్డ. హనుమ కుమార్, ఎగ్జిక్యూటివ్ కార్యదర్శి బెల్లంకొండ. వెంకటేశ్వరరావు, పబ్లిక్ ఇమేజ్ చైర్ కాశీభట్ల. నారాయణమూర్తి, యూత్ ఆక్టివిటీ చైర్ డివి. రామకృష్ణ చార్యులు ప్రమాణ స్వీకారం చేశారు.

ఆషాఢ సారె సమర్పణ

ప్రజాశక్తి-ఉయ్యూరు : వాసవీక్లబ్ ఉయ్యూరు సర్కిల్ ఆధ్వర్యంలో శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ఆదివారం ఆషాడసారె వైభవంగా నిర్వహించారు. శివాలయం రోడ్డు నుంచి ఆషాడ సారెతో మహిళలు ఊరేగింపుగా బయలుదేరి ప్రధాన సెంటర్ రావిచెట్టు బజార్ నుంచి సోమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలోని శ్రీవాసవీ మాత అమ్మవారి ఆలయానికి చే రుకుని సారె సమర్పించి పూజలు చేశారు. 9వ వార్డు కౌన్సిలర్ పూర శ్రీవాణి, వాసవీ క్లబ్ అధ్యక్షుడు పూర కిషోర్కుమార్, కార్యదర్శి కొల్లిపర వెంకటహేమంత్, ఆత్మూరి వె ంకటేశ్వరరావు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నేరెళ్ల తేజ, బాల, బాబి, నాగభూషణం, సంధ్యా రాణి, లక్ష్మీరూపవతి, యెండూరి వాసవి, సూర్యకుమారి, శ్రీలత, వై. సరస్వతి తదితరు లు పాల్గొన్నారు. ఈసందర్భంగా అన్న సమారాధన చేశారు.

మైలవరం రైతుబజార్లో దోపిడీ

ప్రజాశక్తి - మైలవరం : వినియోగదారులకు తక్కువ ధరకే కూరగాయలను అందించాలని ఉద్దేశంతో ఏర్పాటు చేసిన రైతుబజార్లు దోపిడీ బజారులుగా మారుతున్నాయి. మైలవరం రైతు బజార్లో దళారులు రాజ్యమేలుతూ అందిన కాడికి దోచుకుంటున్నారని పలువురు వినియోగదారులు వాపోతున్నారు. సన్న చిన్న కారు రైతులు పండించిన కూరగాయలను మధ్య దళారులు లేకుండా తక్కువ ధరకు వినియోగదారులకు విక్రయించాలని ఉద్దేశంతో 1999లో రైతు బజార్ వ్యవస్థ ఏర్పడింది. ప్రభుత్వ విధానాలకు విరుద్ధంగా రైతు బజార్లలో అసలు రైతులే లేకుండా దళారీ వ్యవస్థ నడుస్తుంది. దీంతో ప్రజలకు మేలు చేయాలని ప్రభుత్వ ఉద్దేశం నీరు కారిపోతుంది. మైలవరం నియోజకవర్గంలో మైలవరం, ఇబ్రహీంపట్నం మండలాల్లో రెండు రైతు బజార్లను ఏర్పాటు చేశారు. క్షేత్రస్థాయిలో బినామీ వ్యవస్థను ప్రక్షాళన చేయకపోవడంతో రైతు బజార్లు కాస్త రైతు లేని బజారులుగా మారుతున్నాయని పలువురు వినియోగదారులు బహిరంగంగా నే విమర్శిస్తున్నారు.

వ్యాపారులంతా బినామీలే

మైలవరం నియోజకవర్గంలో ఏర్పాటుచేసిన రెండు రైతు బజార్లలో బినామీ పేర్లతో ప్రైవేట్ వ్యక్తులు నిర్వహిస్తున్నారు. మైలవరంలో 30 దుకాణాలు ఉన్నాయి. రోజుకు ఒక్కొక్క రైతు బజార్లో సుమారుగా200 నుంచి 300 క్వింటాళ్ల కూరగాయలు విక్రయాలు జరుగుతున్నాయి. అమ్మకాల్లో బినామీ వ్యక్తులు ఉండటం వలన ఎస్టేట్ అధికారి నిర్ణయించిన ధరకు అమ్మకుండా ఇస్తారాజ్యంగా వ్యవహరిస్తు అందిన కాడికి దోచుకుంటున్నారు అనే విమర్శలు వినియోగదారుల నుండి వినిపిస్తున్నాయి.

బోర్డు ధరలతో పని లేదు

రైతు బజార్లలో అధికారులు నిర్ణయించిన బోర్డు ధరల తో వ్యాపారులకు పనే ఉండదు. ఏ రకం కూరగాయలైన బోర్డు ధరపై రూ 20 నుంచి 30 వరకు అదనంగా విక్రయిస్తున్నారు. ఇదేమని ప్రశ్నించిన వారిపై ఎదురు తిరిగి దుర్భాషలాడటం నిత్యకత్యమైంది. రైతు బజార్లలో బయట మార్కెట్ కంటే కూరగాయలు తక్కువగా దొరుకుతాయని ఉద్దేశంతోమైలవరం రైతు

బజారుకు మైలవరం తో పాటు, పుల్లూరు, చంద్రగూడెం, పొందుగల, మరుసుమల్లి, గణపవరం, బాడవ, కొత్తగూడెం, చంద్రాల, జి కొండూరు మండలంలోని పలు గ్రామాల నుండి రోజు వందల సంఖ్యలో వినియోగదారులు వస్తూ ఉంటారు. దీంతో దళారులు ఇష్టారాజ్యంగా ధరలను పెంచి అమ్ముతున్నారు. దీంతో వినియోగ దారులు లబోదిబోమంటున్నారు. రైతు బజార్లలో బోర్డు ధరల కంటే అధికంగా విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని రైతు బజార్లను ప్రక్షాళన చేయాలని పలువురు కోరుతున్నారు.

దుర్గమ్మను దర్శించుకున్న ప్రముఖులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి, శ్రీ కనకదుర్గ అమ్మవారి దర్శనార్థం ఆలయానికి రాష్ట్ర దేవాదాయ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, కమిషనర్ ఎస్.సత్యనారాయణ ఆదివారం విచ్చేశారు. వీరికి ఆలయ ఇఒ కె.ఎస్.రామారావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ అమ్మవారి దర్శనం కల్పించారు. శ్రీ అమ్మవారి దర్శనానంతరం వీరికి వేదపండితులు, అర్చకులు వేదాశీర్వచనం చేయగా, ఇఒ అమ్మవారి ప్రసాదములు, శేషవస్త్రం అందజేశారు. రాష్ట్ర సివిల్ సప్లై కమిషనర్ సిద్దార్థ్ జైన్ ఆలయానికి విచ్చేశారు. వీరికి ఆలయ మర్యాదలతో ఆలయ ఇఒ కె.ఎస్.రామారావు స్వాగతం పలికి, అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వీరికి వేదపండితులు, అర్చకులు వేదాశీర్వచనం చేయగా, ఇఒ ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు.

సౌకర్యాలు పరిశీలన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి ఆదివారం సందర్భంగా దర్శనానికి, సారె సమర్పించేందుకు వచ్చే యాత్రికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ఆలయ ఈవో కె.ఎస్ రామారావు ఏర్పాట్లును ఎప్పటికప్పుడు పరిశీలించారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 4 గంటల వరకు అత్యధిక సంఖ్యలో యాత్రికులు విచ్చేశారు. పలు బృందాలుగా వివిధ ప్రాంతాల నుండి పవిత్ర సారెతో అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ఆదివారం సందర్భంగా లోక సంరక్షణార్థం దేవస్థానంలో సూర్యోపాసన సేవ నిర్వహించారు. రద్దీ రోజురోజుకు పెరుగుతున్నందున ఆలయ కార్యాలయం సిబ్బందికి కూడా రద్దీని అనుసరించి, శుక్ర, శని, ఆదివారాలు, ప్రత్యేక రోజుల్లో రద్దీ క్రమబద్ధీకరణకు గానూ ప్రత్యేక విధులు కేటాయించారు. సిబ్బంది అందరూ ప్రత్యేక విధుల్లో పాల్గొని యాత్రికుల రద్దీని క్రమబద్ధీకరించారు. ప్రత్యక్షంగానూ, ఆన్‌లైన్‌లోనూ పూజలు చేయించుకోవచ్చని తెలిపారు. కనక దుర్గమ్మ వెబ్ సైట్ ద్వారా ముంద స్తుగా టికెట్లు బుక్ చేసుకొని వారికి కేటాయించిన స్లాట్‌లో త్వరిత గతిన, సులభతరంగా దర్శనం పొందవలసినదిగా ఇఒ కోరారు.

బంగారు తాపడం పనులకు విరాళం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, ఇంద్ర కీలాద్రి దుర్గమ్మ ఆలయం బంగారు తాపడం పథకానికి మంజీరా నగర్, సంగారెడ్డికి చెందిన దూదేకుల అస్సాన్ రూ.2 లక్షలు విరాళంగా అందచేశారు. శ్రీ అమ్మవారి ఆలయం స్వర్ణ తాపడం పనుల నిమిత్తం ఆలయ అధికారులను కలిసి అందజేయగా, ఆలయ అధికారులు వీరికి కనక దుర్గమ్మ అమ్మవారి దర్శనం కల్పించి, వేదపండితులచే వేదాశీర్వచనం కల్పించి, అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు.

దాతకు చిత్రపటం అందజేస్తున్న ఆలయ అర్చకులు

ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - నందిగామ : ఉచిత కంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. ఆదివారం మండలంలోని ముప్పాళ్ళ గ్రామం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో శంకర కంటి ఆసుపత్రి, పెదకాకానీ, గుంటూరు, భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి, నందిగామ శ్రీ సత్యసాయి భజన మండలి, ముప్పాళ్ళ, జిల్లా అంధత్వ నివారణ సంస్థల వారి సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరం కార్యక్రమం ప్రారంభించి, ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ పేదలు కంటి సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నారని, ఈ తరుణంలో ఆయా గ్రామాల ప్రజల అభ్యర్థన మేరకు ప్రత్యేక కంటి వైద్య శిబిరం ఉచితంగా ఏర్పాటు చేసి పిల్లలకు, పెద్దలకు, వృద్ధులకు ఉచిత వైద్య సంప్రదింపులు ఇవ్వడం సంతోషకర విషయమన్నారు. కంటి చూపు లేని వారికి శస్త్ర చికిత్సలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఉచిత కంటి వైద్య శిబిర నిర్వాహకులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నేతలు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య

టీచర్స్ కో ఆపరేటివ్ సహకార సొసైటీ ఎన్నికల్లో

యుటిఎఫ్, పిఆర్‌టియు, ఎన్‌టిఎ విజయం

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు, గంపలగూడెం, ఎ.కొండూరు మండాల టీచర్స్ కోఆపరేటీవ్ సహకార సొసైటీ ఎన్నికలలో యూటీఎఫ్, పీఆర్టియు, ఎన్‌టిఎ కూటమిగా విజయ కేతనం ఎగురవేసింది. మొత్తం తొమ్మిదిమంది డైరెక్టర్లకు గానూ డెమోక్రసీ ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ (డిపిఆర్‌టియు)పై ఏడుగురు గెలుపొందారు. ఇద్దరు డిపిఆర్‌టియు) అభ్యర్థులు విజయం సాధించారు. మొత్తం 249 ఓట్లకు గానూ ఒక్కొక్కరు 9 ఓట్లు వేయగా 2194 ఓట్లు పోలయ్యాయి. వీటిలో నాలుగు ఓట్లను తిరస్కరించగా 2,194 చెల్లుబాటయ్యాయని ఎన్నికల అధికారి జ్యోతిర్మయి తెలిపారు. తిరువూరులోని టీచర్స్ కోఆపరేటివ్ సొసైటీ సహకార కార్యాలయంలో ఆదివారం పోలింగ్ జరిగింది. ఫలితాలు కూడా వెంటనే వెల్లడించారు. ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్), ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ (పిఆర్‌టియు), నోబుల్ టీచర్స్ అసోసియేషన్ (ఎన్‌టిఎ)లు కూటమిగా ఏర్పడి సుదీర్ఘకాలం నుండి కిలారు నగేష్ (డిపిఅర్‌టియు) చేతిలో ఉన్న టీచర్స్ కోఅపరేటీవ్ సహకార సొసైటీ అధికారాన్ని కైవసం చేసుకోవటం మంచి పరిణామం అని యుటిఎఫ్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

గెలిచిన యూనియన్‌ల సభ్యులు

సమస్యలను సంఘటితంగా పరిష్కరించుకోవాలి

ప్రజాశక్తి - విజయవాడ : ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను సంఘటితంగా పరిష్కరించుకోవాలని విజయవాడ మునిసిపల్ ఎంప్లాయీస్ సర్వీస్ అసోసియేషన్ అధ్యక్షులు టి.నాగేశ్వరరావు అన్నారు. నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని అసోసియేషన్ హాల్లో అసోసియేషన్ కార్యవర్గ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ విఎంసిలోని ఆయా క్యాడర్లలో పని చేస్తున్న ఉద్యోగులు అనేక సమస్యలతో సతమత మవుతున్నారని, వీటిని అసోసియేషన్ దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రమోషన్ల దగ్గర నుంచి పని భారం, వేతనాల పెండింగ్, వాటి కొరత, సిబ్బంది భర్తీ, పని గంటలు, అధికారుల నుంచి ఎదురవుతున్న ఇబ్బందులను అసోసి యేషన్‌లో చర్చించి, వాటి పరిష్కారానికి సంఘటితంగా సభ్యులందరూ పని చేయాలని కోరారు. ఈ సమావేశంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సలీమ్ అహ్మద్, శివరాం ప్రసాద్, శ్రీకృష్ణ దేవరాయలు, అసోసియేట్ ప్రెసిడెంట్ జి.ప్రకాష్ సాగర్, ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాగేశ్వరరావు

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : లారీ కారు ఢీకొన్న ఘటనలో ఇద్దరికి గాయాలైన ఘటన మండలంలోని గుంటుపల్లిలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం... కృష్ణా జిల్లా పెడన మండలం కవిపురం గ్రామానికి చెందిన తోట అంజనాదేవి భర్త సూరాంజనేయులు తమ ఇద్దరి పిల్లలు, వారి బంధువులతో కలిసి స్వగ్రామం కవిపురం నుంచి ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు మండలం తిరుపతమ్మ తల్లిగుడికి వెళ్తున్నారు. ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లి గ్రామం దగ్గరలోని సెంటెన్స్ స్కూల్ ఎదురుగా వచ్చేసరికి వారు ప్రయాణిస్తున్న లారీ అకస్మాత్తుగా హైవే మధ్యలోని డివైడర్ మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభానికి ఢీకొంది. ఈ ఘటనలో లారీకి వెనుక భాగాన కూర్చున్న అంజనాదేవికి, పి.ఆంజనేయులు, పుప్పల సురేష్‌కు గాయాలయ్యాయి. క్షతగాత్రులను వారి బంధువులు 108 వాహనంలో జూపూడి నిమ్రా ఆస్పత్రికి తరలించారు. బాధితుల వివరణ ప్రకారం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఇబ్రహీంపట్నం సిఐ ఎం.సత్యనారాయణ తెలిపారు.

లక్ష పుష్పార్చన

ప్రజాశక్తి - నందిగామ : వీరులపాడు మండల జుజ్జూరు గ్రామంలో సర్వజ్ఞ పీఠంలో శ్రీ అఖిలాండేశ్వరికి లక్ష పుష్పార్చన కార్యక్రమం నిర్వహించారు. పీఠాధిపతి యోగి నరేంద్రనంద స్వామీజీ, మహిళా యాత్రికులు తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబాదలో మురుగు బాధలు

- డ్రైయిన్లలో పారని మురుగుతో తీవ్ర ఇబ్బందులు

డ్రైయిన్లలో పారని మురుగు

ప్రజాశక్తి- గన్నవరం : గన్నవరం మండలం ముస్తాబాద పంచాయతీలో ఎక్కడ చూసినా సమస్యలే కనిపిస్తు న్నాయి. ఎస్సీ, ఎస్టీ, బీసీ ప్రాంతాల్లో చెత్తా, చెదారమే కనిపిస్తోంది. అది ప్రజలను ఆందోళనకు గురి చేస్తోంది. మురుగు కాల్వల్లో నీరు పారడం లేదు. దుర్గంధం వెదజల్లడంతో పాటుదోమలు ఉదతి చెందడంతో జనాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పిల్లలు అంటురోగాల భారిన పడుతున్నారు. పారిశుద్ధం అధ్వాన్నంగా మారిందని ప్రజలు వాపోతున్నారు. మురుగుతో పెదదళితవాడ, దక్షిణ బజార్, బిసి కాలనీ, చౌదరి పేట ఏరియాల్లో నివాశితులు బాధలు పడుతున్నారు. డ్రైనేజీలు చెత్తతో నిండిపోయాయని చెప్పారు. మురుగంతా రోడ్డుపైకి వస్తుందని జనాలు చెబుతున్నారు. ఇళ్లలో వాడిన నీరంతా కాల్వలోకి వచ్చి పారకుండా నిలిచి పోతుంది. రోజుల తరబడి నిల్వ ఉండటంతో వీరంతా రంగుమారి దుర్వాసన వస్తుందని చెప్పారు. దళితవాడ రోడ్డు లో ఎక్కడపడితే అక్కడ చెత్త పోస్తున్నారు. సూరంపల్లి రోడ్డు పక్కనే చెత్త పారేస్తున్నారు. చెత్త వేయొద్దని అధికారులు చెబుతున్నా ఎవ్వరూ పట్టించుకోవడం లేదు. డంపింగ్ యార్డు లేక ఇబ్బందులు పడుతున్నామని అంటున్నారు. ఏదేమైనా పంచాయతీలో అభివద్ధి పనులు జరగడంలేదని, కనీసం పారిశుద్ధమైనా పటిష్టం చేయడం లేదని జనాలు విమర్శిస్తున్నారు. ఏడు వేల జనాభా ఉన్న పంచాయతీలో పారిశుద్ధంపై తగిన శ్రద్ద పెట్టకపోవడం పట్ల అందరూ నిరసన వ్యక్తం చేస్తున్నారు. వర్షా కాలం కావడంతో చెత్త, చెదారం లేకుండా చర్యలు తీసుకోవాలని లేకుంటే రోగాలతో ఇ బ్బందు లు పడాల్సి వస్తుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. రోడ్ల సమస్యతో జనం ఇబ్బందులు పడుతున్నారు. కొండ గట్టుపై రోడ్లు లేని పరిస్థితి ఉంది.

అధికారులకు పట్టడం లేదు : ఏసుదాసు

పంచాయతీలో చెత్త సమస్య అధికారులకు పట్టడం లేదు. చెత్తను పోగేయడం లేదు. దళిత పేటల్లో చెత్త ఎక్కడ వేయాలో తెలియడంలేదు. చెత్త పారేస్తే కాలువలోకి వెళ్తుంది. మురుగు పారడం లేదు. దోమల తో చస్తున్నాం. మా బాధలు అధికారులకు పట్టడం లేదు.

జనాలు అగచాట్లు : రాంబాబు

చెత్త సమస్యతో జనాలు ఇబ్బందులు పడుతున్నా ఎవ్వరూ పట్టించుకోవడం లేదు. మురుగు కాల్వలు శు భ్రం చేయడం లేదు. నిధులులేకపోవడమే కారణమని చెబుతున్నారు. కొత్త ప్రభుత్వం మాటలుతప్ప చే తల్లోకి దిగడం లేదు. దోమలతో రోగాల భారిన పడి జనాలు నానా అగచాట్లు పడుతున్నారు.

నేడు కలెక్టరేట్‌లో 'మీకోసం'

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ఈ నెల 29వ తేదీ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం) (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తామనికలెక్టర్ డీకే బాలాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగిం చుకోవాలని కలెక్టర్ ప్రజలను కోరారు.

కార్మికుల హక్కులు కోసం పోరాడిన మధుసూదనరావు

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : కష్టజీవుల అభ్యున్నతికి, కార్మికుల హక్కుల కోసం తుది శ్వాస విడిచేంత వరకు పనిచేసిన మహనీయుడు అమరజీవి కే. మధుసూదన్‌రావు అని సిపిఎం సీనియర్ నాయకులు ఎస్ ధనుంజయరావు అన్నారు. ఆదివారం స్థానిక బుట్టాయిపేటలోని కే. మధుసూదన్ రావు శ్రామిక భవన్లో 32వ వర్ధంతి సభ సిపిఎం మచిలీపట్నం నగర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్ణా జిల్లాలో భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ అభివద్ధికి ఎనలేని కషి, చేశారన్నారు. సిపిఎం కష్ణాజిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ రాజేష్ మాట్లాడుతూ సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం తో పాటు వివిధ ప్రజా సంఘాల నిర్మాణం, అభివద్ధిలో ఆయన ప్రముఖ పాత్ర వహించా రన్నారు. సిపిఎం మచిలీపట్నం సీనియర్ నాయకులు కొడాలి శర్మ మాట్లాడుతూ మార్క్సిస్ట్ పార్టీ కార్యదర్శిగా, జీవిత బీమా ఉద్యోగుల సంఘం కార్యదర్శిగా నిరంతరం ఉద్యోగులు, శ్రామికుల కోసం తుది శ్వాస వరకు కషి చేసిన వ్యక్తి మధుసూదన్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మచిలీపట్నం కార్యదర్శి సిహెచ్ జయ రావు, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా నగర అధ్యక్ష కార్యదర్శులుసిహెచ్ విజయలక్ష్మి,కొడాలి సుజాత, ఎల్ఐసి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం డివిజన్ కార్యదర్శి బీహెచ్ఈఎల్ రాధాకష్ణ, కోశాధికారి పి నాగయ్య, డి. సత్యనారాయణ, డి.పి రంగారావు, ఈడే రామారావు, తదితరులు పాల్గొన్నారు..

మధుసూదనరావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

గుడివాడలో క్లీన్ అండ్ గ్రీన్

క్లీన్ అండ్ గ్రీన్‌లో పాల్గొన్న త్రివేణి విద్యా సంస్థల అదినేత నిమ్మగడ్డ శివశంకర్

ఐఎంఎ వైద్యులకు సహకారం అందిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ ప్రధాన రహదారుల్లో క్లీన్ అండ్ గ్రీన్‌లో గుడివాడ సైక్లింగ్ క్లబ్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం బస్టాండ్ సెంటర్ నుండి నాగవరప్పాడు వరకు రోడ్ల మధ్య ఉన్న డివైడర్లపై చెత్తను తొలగించి, డివై డర్లపై ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి, అడ్డ దిడ్డంగా ఉన్న మొక్కలను కత్తిరించారు. ఈ క్రమంలో సభ్యులకు ట్రాఫిక్ పోలీసులు తమ సహకారాన్ని అందించారు. ప్రజల్లో క్లీన్ అండ్ గ్రీన్ పై అవగాహన కల్పించేలా ఐ లవ్ గుడివాడ అంటూ నినాదాలు చేస్తూ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు పొట్లూరి వంశీ, మాగంటి శ్రీనివాస్‌లు మాట్లాడుతూ ఐ లవ్ గుడివాడ అని ఎమ్మెల్యే వెనిడండ్ల రాము పిలుపుమేరకు క్లీన్ అండ్ గ్రీన్ గుడివాడలో భాగస్వామ్యం అవుతున్నామని తెలిపారు. ఐ లవ్ గుడివాడలో పాల్గొనడం తమకెంతో సంతోషంగా ఉందన్నారు. వీధులు శుభ్రతకు శారిటేషన్ సిబ్బంది ఉన్న మన గుడివాడని శుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యతగా భావించాలన్నారు. ఐ లవ్ గుడివాడలో భాగంగా భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహిం చేందుకు ప్రణాళిక రూపొందించు కున్నామన్నారు. గుడివాడలోని డివైడర్ల సుందరీకరణపై ప్రత్యేక దష్టి పెట్టామని, క్లీన్ అండ్ గ్రీన్ గుడివాడ రూపకల్పనే మా అందరి అంతిమ లక్ష్యని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐ లవ్ గుడివాడ కార్యక్రమంలోడాక్టర్ ,డా. తారక వీరేంద్ర, డాక్టర్ సురేష్, డాక్టర్ సూరజ్, లయన్స్ క్లబ్ పెద్దలు నిమ్మగడ్డ శివశంకర్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వైద్యులు, గుడివాడ సైకిల్ క్లబ్ సభ్యులు, ఏఎన్ఆర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, గుడివాడ ట్రాఫిక్ పోలీసులు, పలు స్వచ్ఛంద సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

సిమెంట్ బల్లలు వితరణ

ప్రజాశక్తి-ఉయ్యూరు : వడ్డే బసవరాజ్యం చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మండల పరిధి గ్రామాలకు 25 సిమెంట్ బల్లలు ట్రస్టు బాధ్యుడు వడ్డే సాయిశోభన్ అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నాయనమ్మ పేర ఏర్పాటు చేసిన వడ్డే బసరాజ్యం చారిటబుల్ ట్రస్టు ద్వారా పలు సేవకార్యక్రమాలు చేస్తున్నామన్నారు. చిరు వ్యాపారులు జీవనం సాగి ంచేందుకు తోపుడుబండ్లు, దివ్యాంగులకు ట్రైసైకిళ్లు, పేద విద్యార్థులకు స్కాలర్ షిప్పు లు తోచిన విధంగా సాయం చేస్తున్నామన్నారు

నిరసన వ్యక్తం చేస్తున్న రైతు సంఘం నాయకులు

కేంద్ర బడ్జెట్‌పై రైతు సంఘం నిరసన

ప్రజాశక్తి-బంటుమిల్లి : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో వ్యవసాయ రంగానికి అన్యాయం జరిగిందని నిరసిస్తూ రైతు సంఘం ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ కార్యాలయం సమీపంలో నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతు సంఘం కష్ణా జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు మాట్లాడుతూ బడ్జెట్లో కనీస మద్దతు ధరల చట్టం, రైతు రుణమాఫీ చట్టం, ధరల స్థిరీకరణ నిధి కేటాయింపు లేకపోవడం, ఎరువులకు సబ్సిడీ తగ్గించారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా పునః పరిశీలించి ,రివైజ్డ్ బడ్జెట్ లోనైనా వ్యవసాయ రంగానికి పూర్తి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బంటుమిల్లి మండల రైతు సంఘం కార్యదర్శి లంకదాసుల అజయ్ ఘోష్, రైతు సంఘం సీనియర్ నాయకులు సుజ్ఞానం జనార్దనరావు, రైతులు గౌరిశెట్టి వెంకటేశ్వరావు, తుమ్మల వెంకట్రామయ్య, ప్రత్తి లక్ష్మణరావు, మేకా చినరంగారావు, తలారి నాంచారయ్య ,నాగిశెట్టి వెంకన్న బాబు, సానా ధనుంజయ రావు, గాజుల సురేష్,గౌరిశెట్టి నారాయణ, గౌరిశెట్టి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

70 మంది చిన్నారులకు పరీక్షలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక లయన్స్ సేవా భవనంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం చిన్నారులకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు నిమ్మగడ్డ శశికళ తెలిపారు. ఈ శిబిరాన్ని డాక్టర్ ఉప్పలపాటి వేణుగోపాలరావు ప్రారంభించగా ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎ శ్రీనాథ్ రెడ్డి, డాక్టర్ గుత్తా శ్రీ శ్రావ్య లు 70 మంది చిన్నారులకు వైద్య సేవలందించి ఉచితముగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ ప్రముఖులు వైపిసి ప్రసాద్, జిఎస్సి బోస్, లయన్స్ సభ్యులు ఎం పెరుమాళ్ళు, కె నవాబు, జంగం మోహనరావు, సురపనేని పరంధామయ్య, ఎం సుధాకర్, వి సుబ్బారావు, సిహెచ్ రాజా, సిహెచ్ బాలాజీ, పి వెంకటేశ్వరరావు, పి విజయ్, వై నాగేశ్వరరావు, పి. వెంకట్రావు, బి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు అడ్డా

- ఎంపిపి కార్యాలయ ఆవరణలో రాత్రి సమయాల్లో మద్యం, గంజాయి ముఠాల హల్‌చల్

- అటుగా వెళ్లాలంటే బిక్కుబిక్కుమంటున్న మహిళలు

ఆవరణలో పడి ఉన్న మందు సీసాలు

ప్రజాశక్తి - కంచికచర్ల : ఊరికి నడిబొడ్డున నిత్యం రద్దీగా ఉండే ప్రధాన మార్గంలోని కంచికచర్ల మండల పరిషత్ కార్యాలయ ఆవరణ గత కొంతకాలంగా అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. పగలంతా వివిధ పనుల కోసం పలు కార్యాలయాలకు వచ్చే సందర్శకులతో కిటకిటలాడే మండల పరిషత్ కార్యాలయ ఆవరణ, చీకటి పడిందంటే చాలు... మద్యం గంజాయిల బ్యాచ్‌లు ప్రత్యక్షమవుతాయి. ఆకతాయిల, మద్యం బాబుల చిందులకు ప్రజలు బెంబేలెత్తుతున్నారు. చీకటి పడిందంటే చాలు అట్టుగా వెళ్లాలంటే భయపడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఎక్కడ చూసినా గుంపులు గుంపులుగా ఈ బ్యాచ్‌లు ప్రత్యక్షమవుతాయి. చీకట్లో సెల్ ఫోన్ల వెలుగుల్లో వారు చేసే ఆగడాలు నానాటికి మితిమీరుతున్నాయి. మధ్యమత్తుల్లో, గంజాయి గుభాళింపుల్లో అర్ధరాత్రి దాకా వీరు చేసే ఆగడాలు శృతిమించుతున్నాయని ఆ ప్రాంతవాసులు భయభ్రాంతులకు గురవుతున్నారు. మద్యం, గంజాయి బాబులు, అల్లరి ఆకతాయి మూకలు చేస్తున్న వికత విలాస క్రీడలు నెలలు తరబడి కొనసాగుతున్న పోలీసులు కనీసం అటువైపు కన్నెత్తి చూడకపోవటం విమర్శలకు తావిస్తోంది. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోనే పోలీస్ స్టేషన్ తో పాటు తహశీల్దార్, కెడిసిసి బ్యాంకు, సచివాలయం, ఆర్ బి కె, ఐసిడియస్, డిఆర్డీఏ, వెలుగు, విద్యాశాఖ తదితర కీలక శాఖల కార్యాలయాలు, విశ్రాంత ఉద్యోగుల కార్యాలయం ఉన్నాయి. అయితే గడచిన రెండేళ్లుగా మండల పరిషత్ కార్యాలయ ఆవరణ అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. చీకటి పడిందంటే పలువురు యువకులు, ఆకతాయిలు, జూదరులు, మందు బాబులు గుంపులు, గుంపులుగా చేరిపోతారు. ఈ కార్యాలయ ఆవరణలో అన్న క్యాంటీన్, పి ఆర్ కార్యాలయం కోసం నిర్మించిన భవనాలు అసంపూర్తగా ఉన్నాయి. వాటిని కేంద్రంగా చేసుకొని

కంచికచర్ల మండల పరిషత్ కార్యాలయ ఆవరణ

నిత్యం అసాంఘిక కార్యకలాపాల సాగుతున్నాయని పలువురు వాపోతున్నారు అర్ధరాత్రి 12 గంటల వరకు ఇక్కడ అసాంఘిక కార్యకలాపాల జరుగుతున్నాయి. మండల పరిషత్ కార్యాలయ ఆవరణ గుండా హనుమాన్ పేటకు వెళ్లే దారి ఉంది. రాత్రిపూట ఎవరైనా మహిళలు ఇటువైపు వెళు తుంటే ఆకతాయులు మందుబాబులు మహిళల వెంటపడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఎక్కడ ఊరు బయట ప్లాట్ లలో, జాతీయ రహదారి ప్రక్కన రాత్రి వేళలో మందు సేవించే వారిని అదుపులోకి తీసుకొని కేసులు పెట్టే పోలీసులు తమ పోలీస్ స్టేషన్ సమీపంలో జరిగే వికతి చేష్టలు పట్టకపోవడం పట్ల ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. పగలు, రాత్రి సమయాల్లో పోలీసు స్టేషన్లో విధులకు వచ్చే పోలీసు సిబ్బంది ఈ దారి గుండానే వస్తారని, రాత్రి వేళల్లో జూదరులు, మందుబాబులను చూస్తూనే విధులకు వస్తున్న పోలీసులు పట్టించుకోవటం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. మండల అభివృద్ధి అధికారి గానీ, తహశీల్దార్ గాని రాత్రిపూట మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జరిగే అసాంఘిక కార్యకలాపాల గురించి పట్టించుకోవటంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైన రాత్రిపూట మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఆకతాయిలపై దృష్టి పెట్టి, వారి ఆగడాలు, ఆకత్యాలకు చెక్ పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

సైబర్ మోసాలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని షేర్ మహమ్మద్ పేట హైస్కూల్‌లో సైబర్ క్రైమ్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చిల్లకల్లు ఎస్ఐ వి.సతీష్ హాజరయ్యారు. ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని, ఎవరైనా అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసినా స్పందించకూడదని, సైబర్ నేరాల టోల్ ఫ్రీ నెంబర్ 1930 అందరూ తెలుసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఆండ్రాయిడ్ ఫోన్స్ ఉపయోగించే వారు తెలియని లింక్స్ ఓపెన్ చేయకూడదని, ఆధార్ నంబర్ దానికి సంబంధించిన ఒటిపి నంబర్స్ ఎవరికీ చెప్పకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్‌మాస్టర్, టీచర్స్, చిల్లకల్లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మఠం శివాలయం పనులు ప్రారంభం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి మహాస్వామి అనుజ్ఞతో శ్రీ కంచి కామకోటి సర్వజ్ఞ పీఠ ఆస్థాన సిద్ధాంతి బ్రహ్మశ్రీ లక్క వరుఘుల విజయ సుబ్రహ్మణ్య సిద్ధాంతి, ఘట్టి సుబ్రమణ్య శర్మ, ఘట్టి సాయి శర్మ పర్యవేక్షణలో పట్టణ సమీపంలోని పంచాయితన క్షేత్రం మఠం శివాలయం పునర్నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఆదివారం రెండో దశ కాంక్రీట్ పనులను జగ్గయ్యపేట ఎంఎల్ఏ శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య ప్రారంభించారు. ఆలయ అర్చకులు ఘట్టి సాయి శర్మ, ఆలయ ట్రస్టు కమిటీ సభ్యులు తాతయ్యకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం తాతయ్య కొబ్బరికాయ కొట్టి కాంక్రీట్ పనులను ప్రారంభించారు. ఆలయ అర్చకులు తాతయ్యకు స్వామివారి శేషవస్త్రం, తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ ప్రైవేట్ కమిటీ సభ్యులు పునర్నిర్మాణ సందర్భంగా జరుగుతున్న అభివృద్ధిని తాతయ్యకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టు కమిటీ సభ్యులు నీలిశెట్టి వాసు, డోగుపర్తి రామారావు, కొంకిమళ్ళ మల్లు, సంక భాస్కరరావు, వేముల అశోక్, యన్నాకుల శ్రీధర్, పువ్వాడ పార్ధ సారథి, నోముల కష్ణ ప్రసాద్, అల్లి సత్యనారాయణ, సిమ్మసర్తి మల్లి, కావేటి కష్ణ, కోట శివ, బోక్కల గోపి, బొడ్డు వెంకటేశ్వర్లు, ప్రసాదపు మురళి, గడ్డన్న, పారేపల్లి కష్ణ, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఆషాఢం సారె

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలోని శాంతి నగర్ ఎన్ఎస్‌పి కాలనీ పుట్ట బజార్‌లో గల శివ నాగ దుర్గా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో అమ్మవారికి ఆషాడ మాసం సందర్భంగా అమ్మవారిని విశేషంగా శాకంబరి అలంకారం, కుంకుమార్చన వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శాంతినగర్, ఎన్ఎస్‌పి కాలనీ, విష్ణుప్రియ నగర వాసులందరూ కలిసి అమ్మవారికి ఆషాడమాస సారె, పసుపు కుంకుమ, చీర, సుగంధ ద్రవ్యాలు మొదలైనవి అమ్మవారికి సమర్పించారు. అర్చకులు టి.భరద్వాజ్ శర్మ ఈ కార్యక్రమంలో పాల్గొన్న యాత్రికులు, ధర్మకర్త భాగ్యలక్ష్మి అశ్విని ప్రసాద్, రాజేష్, నాని, శ్రీ వాణి, గీతా విశాలాక్షి, లక్ష్మి, సుధా, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వ్యవసాయ మోటార్లు చోరీ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: వ్యవసాయ మోటర్లు గుర్తు తెలయని వ్యక్తులు దొంగలించారని షేర్ మహమ్మద్ పేట గ్రామానికి చెందిన రైతులు సయ్యద్ బడేమియా, పచ్చిపాల రామారావు, మెట్టెల వీరమ్మ అనే రైతులు ఆదివారం చిల్లకల్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వివరాల ప్రకారం... అనుమంచిపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలో సయ్యద్ పడేమియాకు గల సర్వేనెంబర్ 56 లో ఎకరం భూమిలో అమర్చిన 3 హెచ్‌పి మోటర్, షేర్ మహమ్మద్ పేట గ్రామ రెవెన్యూ పరిధిలో పచ్చిపాల రామారావు, మెట్టెల వీరమ్మలకు చెందిన ఆర్ఎస్ నెంబర్ 17/1 లో 3 ఎకరాల భూమిలో అమర్చిన 5 హెచ్‌పి మోటర్‌లు 2 ఆదివారం తెల్లవారుజామున చోరీకి గురయ్యాయి. విషయం తెలుసుకున్న ఆయా రైతులు చిల్లకల్లు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

విష జ్వరాల నుండి ప్రజలను రక్షించండి

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : మండలంబారి నుండిలో అన్ని గ్రామాల్లో డ్రెయినేజీ, పారిశుధ్య వ్యవస్థ అస్తవ్యస్తంగా మారి, ఎక్కడికక్కడే బురద, మురుగు నీరు పేరుకు పోవడం వల్ల ప్రజలు విష జ్వరాల బారిన పడి ఆరోగ్యం చెడిపోవడమే కాకుండా ప్రాణాంతకమైన వ్యాధులు ప్రబలిపోతున్నాయనీ సిపిఎం ఆందోళన వ్యక్తం చేశారు. రెడ్డిగూడెంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపిఎం సీనియర్ నాయకులు మద్దిరెడ్డి మాదవరెడ్డి మాట్లాడుతూ మండలంలో ప్రతి గ్రామంలో డ్రెయినేజీ వ్యవస్థను త్వరితగతిన బాగు చేయాలని, వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి సరైన వైద్యం, మందులు అందుబాటులో తీసుకురావాలని సూచించారు. దోమల నివారణకు ఫాగింగ్, స్ప్రే చేయాలని, బ్లీచింగ్ చల్లి లార్వా దశలో ఉన్న దోమలను నివారించాలని కోరారు. దీనికోసం పై అధికారులు, ప్రజాప్రతినిధులు, స్పందించి వెంటనే చర్యలు చేపట్టకపోతే ప్రజల ఆరోగ్యం పరిస్థితి అదుపు తప్పే ప్రమాదం పొంచి ఉందని అన్నారు. మండల కేంద్రంలో రాఘవాపురంలో డ్రెయినేజీలైతే కట్టారనీ, దీనిలో బురద పేరుకుపోయిందనీ పేరుకుపోయిన బురదను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు ఉయ్యూరు కష్ణారెడ్డి, అప్పిరెడ్డి పాల్గొన్నారు.

అమరావతికి అప్ప కాదు... నిధులివ్వాలి : డి.వి.కృష్ణ

ప్రజాశక్తి - వీరులపాడు : అమరావతికి కేంద్రం అప్పు కాదు.. నిధులివ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ అన్నారు. వీరులపాడు సిపిఎం మండల కమిటీ సమావేశంలో డి.వి.కృష్ణ మాట్లాడారు. సామాన్యులకు ఊరట కలిగించకపోగా బడ్జెట్లో సబ్సిడీలలో కోత పెట్టారన్నారు. ప్రజల కళ్ళుగప్పి కొత్త రూపాలలో భారాలు మోపారన్నారు. ఉపాధి కల్పన పేరుతో నిరుద్యోగులకు సహాయం చేయకపోగా, బడా కంపెనీలకు మేలు చేసే పథకం ప్రకటించారని విమర్శించారు. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం వంటి కీలక సమస్యలకు పరిష్కారం చూపటంలో కేంద్రం విఫలమైందన్నారు. రాష్ట్రాలకు బడ్జెట్ కేటాయింపులు కుదించారన్నారు. ఆంధ్రప్రదేశ్ పేరు పదే పదే ప్రస్తావించడం తప్ప రాష్ట్రానికి కేటాయించిన నిధులు మాత్రం స్వల్పంగా ఉన్నాయన్నారు. గుజరాత్‌లో గతంలో గిఫ్ట్ సిటీకి నిధులు ఇచ్చిన మోడీ, ఆంధ్రప్రదేశ్ అమరావతికి నిధులు ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తామని మాటలే తప్ప స్పష్టమైన నిధుల కేటాయింపు లేదన్నారు. ప్రత్యేక హోదాపై నోరు విప్పలేదు, విజయవాడ, విశాఖ మెట్రో రైల్ ఊసే లేదు, రైల్వే జోన్ ప్రస్తావన లేదన్నారు. చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ గళం విప్పి కేంద్రంపై ఒత్తిడి తెచ్చి నిధులు సంపాదించాలని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా సెక్రటేరియట్ సభ్యులు కోట కళ్యాణ్ మండల కార్యదర్శి చాట్ల రవి కమిటీ సభ్యులు పల్లె కంటి బాబు, షేక్ లాల్ అహ్మద్,గడ్డం.ప్రభాకర్, గుంజి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్లు స్వాధీనం

ప్రజాశక్తి - గంపలగూడెం: అక్రమంగా ఇసుకను తరలింపు చేస్తున్న వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు తిరువూరు సిఐ షేక్ అబ్దుల్ నబీ తెలిపారు. ఆదివారం గుట్టు చప్పుడు కాకుండా కొందరు అక్రమార్కులు కనుమూరు కట్టలేరు నుండి తొమ్మిది ట్రాక్టర్ల ద్వారా ఇసుకన్న తరలిస్తున్నట్లు చెప్పారు. ఈ విషయమై తమకు సమాచారం అందిన మేరకు ఎస్ఐ ఎస్.శ్రీనివాస్, సిబ్బందితో దాడి చేసినట్లు వివరించారు. తొమ్మిది ట్రాక్టర్లను డ్రైవర్లను అదుపులోకి తీసుకొని వాల్టా, బి.ఎన్.ఎస్ చట్టం కింద కేసు నమోదు చేసినట్లు సిఐ వివరించారు.

వృద్ధులకు అన్నం వడ్డిస్తున్న దృశ్యం

వృద్ధులకు అన్నదానం

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : గ్రామంలో ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థల ద్వారా నిరుపేదలైన వృద్ధులకు ప్రేమవిందు (అన్నదానం) కొనసాగుతుంది. ఆదివారం రెడ్డికుంట గ్రామానికి చెందిన సూర్య హెల్పింగ్ హ్యాండ్స్ అధినేత ఆకుల సూర్యకిరణ్ ఆర్థిక సహాయంతో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకుల సూర్యకిరణ్ మాట్లాడుతూ తమ సంస్థ సూర్య హెల్పింగ్ హ్యాండ్స్ ద్వారా నిరుపేదలకు సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు, పేదలకు ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను అభినందించారు.

ఉచిత మెగా వైద్య శిబిరం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని స్థానిక బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం మానవ సేవ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రముఖ వైద్య సిబ్బంది, స్థానిక టిడిపి నేతలతో కలిసి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ మాట్లాడుతూ మానవ సేవా సంస్థ నిర్వహిస్తున్న ఈ ఉచిత మెగా వైద్య శిబిరంను జగ్గయ్యపేట, పరిసర ప్రజలు అందరు వినియోగించుకోవాలని తెలిపారు.

వైద్య శిబిరంలో మందులు అందజేస్తున్న దృశ్యం

ప్రమాదకరంగా చెరువు మలుపు

ప్రమాదకరంగా చెరువు మలుపు

- కోతకు గురికావడంతో ఇబ్బందులు
- వీరపనేనిగూడెం-చిక్కవరం రహదారి బాగు చేయాలని వినతి

ప్రజాశక్తి- గన్నవరం : గన్నవరం మండలం కొత్తగూడెం చెరువు మలుపు కోతకు గురై ప్రమాదకరంగా మారింది. అదేవిధంగా వీరపనేనిగూడెం, చిక్కవరం గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా ధ్వంసం అయ్యింది. ద్విచక్ర వాహనచోదకులు ఆదమరిస్తే ఆసుపత్రికి వెళ్లాల్సి వస్తోంది. రాత్రిళ్లు ఈ రోడ్డుపై ప్రయాణం నరకాన్ని చూపిస్తోంది. దాదాపు దశాబ్దం క్రితం జిల్లా పరిషత్ ఆధ్వర్యంలో ఈరహదారిని అభివృద్ధి పరిచారు. ఐదేళ్లకు రోడ్డు పాక్షికంగా దెబ్బతింది. అతర్వాత ఐదేళ్ల పాలెడు కంకర వేసింది లేదు. ట్రాక్టర్ల తాకిడికి అవి రాళ్లు తేలి గోతులు పెద్దవిగా మారాయి. ఈ రహదారిపై ప్రయాణం ప్రమాదరంగా మారిందని చెబుతున్నారు.

రైతుల బాధలు వర్ణనాతీతం

కొత్తగూడెం, చిక్కవరం, వీరపనేనిగూడెం గ్రామాల మధ్య పది కిలోమీటర్ల దూరం ఉంటుంది.

ఎన్నాళ్లీ అవస్థలు : కొణతం సాంబశివరావు

కొత్తగూడెం ప్రధాన రహదారి సమస్య ఎవరికీ పట్టడం లేదు. రెక్కాడితేగానీ డొక్కాడని పేదలు పొలాలకు వెళ్లాలంటే చాలా అవస్థలు పడుతున్నారు. గోతులు పడి ప్రమాదాలకు గురవుతున్నారు. ఎంత కాలమిలా అనేది అర్థం కావటం లేదు. చెరువు కోతను చూస్తే గుండె కోతకు గురవుతోంది. అందులో ఎవరైనా పడి చనిపోతేగానీ అధికారులు స్పందించరా?. ప్రజల బాధలు, వెతలు పట్టడం లేదు.

రహదారికి ఇరువైపులా పంట పొలాలున్నాయి. దాదాపు రెండు వేల ఎకరాలలో వరి, అపరాలు, చెరుకు సాగవుతోంది. నిత్యం రైతులు పొలాలకు వెళ్తారు. రోడ్డంతా గోతులు పడటంతో నడవటానికి అగచాట్లు పడుతున్నారు. ద్విచక్ర వాహనంపై వెళితే ఎక్కడ పడిపోతామో అన్న భయం వారిలో నెలకొంది. దీంతో చాలా మంది కష్టమైనా నడచి వెళ్తున్నారు. ఈరహదారికి మోక్షం లేదని మదన పడుతున్నారు. కొత్తగూడెం చెరువు మలుపు పూర్తిగా కోసుకుపోయింది. ఎవరైనా ఆదమరిస్తే చెరువులోకి వెళ్లిపోతారు. దీనికి రిపేర్లు చేయడం లేదు.

జనాల కష్టాలు ఎవరికీ పట్టడంలేదు..

గత పదేళ్లగా ఈరహదారిని బాగు చేయించాలని కోరుతున్నారు. అధికారులకు ఎన్నిసార్లు నివేదించినా రహదారికి ఒక్క రూపాయి కూడా నిధులు మంజూరు కాలే దు. కొత్తగూడెం, చిక్కవరం రైతులు, జనాల కష్టాలు ఎవరికీ వినపడటం లేదని అంటున్నారు. ఇప్పటికైనా స్పందించి నిధులు మంజూరు చేయించాలని అంటు న్నారు.

ఎస్‌సి, ఎస్‌టిల ముసుగులో దోపిడీ

- జగన్ పై మాజీ మంత్రి డొక్కా ధ్వజం

ప్రజాశక్తి గుంటూరు జిల్లా ప్రతినిధి : మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తన పాలనలో ఎస్సీ ఎస్టీలకి ఏదో చేసేస్తున్నట్లుగా ప్రచారం వేసుకొని వేల కోట్ల రూపాయలు దోచుకున్నారని మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ ఆరోపించారు. గుంటూరు అరండల్ పేటలో ఆదివారం సాయంత్రం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసిపి హయాంలో గాడి తప్పిన ఆర్థిక వ్యవస్థ ను తనకి ఉన్న పాలన అనుభవం తో చంద్రబాబు నాయుడు ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు కషి చేస్తున్నారని అన్నారు. మధ్యాహ్న భోజన పథకానికి డొక్కా సీతమ్మ పేరును పెట్టడం స్వాగతిస్తున్నట్లు తెలిపారు. కొంతమంది వైసీపీ నాయకులు వ్యతిరేకించడం శోచనీయం అన్నారు. ప్రభుత్వ పథకాలన్నీ సమర్థవంతంగా అమలు చేసేందుకు టిడిపి ప్రభుత్వం కషి చేస్తుందన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రజాశక్తి-గుంటూరు : ఆనాటి జ్ఞాపకాలు, నేటి పరిస్థితుల వరకూ పలకరింపులు, పులకరింతలతో వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ పూర్వ విద్యార్థుల సందడికి వేదికయ్యింది. 1997 నుంచి 2023 విద్యాసంవత్సరంకు చెందిన 26 బ్యాచ్‌ల విద్యార్థులు తమ కుటుంబ సభ్యులతో శనివారం విజ్ఞాన్స్ యూనివర్సిటీలో కలిశారు. రెండున్నర దశాబ్దాల తర్వాత కలిసిన వారంతా సందడిగా, సరదాగా, హుషారుగా గడిపారు. నాటి పాఠాలు బోధించిన అధ్యాపకుల్ని కలుసుకున్నారు. సెల్ఫీలు, గ్రూపు ఫోటోలు దిగారు. యూనివర్సిటీలో చదివిన రోజులను గుర్తు చేసుకుని ప్రతి ఒక్కరూ కొత్త అనుభూతికి లోనయ్యారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ మీమీ రంగాల్లో ఇంకా ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. మీరందరు ఇచ్చిన సహకారంతో ప్రస్తుతం విజ్ఞాన్స్ యూనివర్శిటీ ప్రముఖ విద్యాసంస్థలతో పోటీపడే స్థాయిలో నిలబడిందన్నారు. విద్యార్థులు ఎవరైనా బీటెక్‌తోనే ఆగిపోయి ఉంటే ఉన్నత చదువులైన మాస్టర్స్, పీహెచ్‌డీలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో విజ్ఞాన్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ పీ.నాగభూషణం, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, విజ్ఞాన్ విద్యా సంస్థల వైస్ చైర్పర్సన్ బి.రుద్రమదేవి తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థులకు న్యాయం చేయండి

- 2వ రోజుకు బెస్ట్‌అవైలబుల్ స్కూల్స్ పథకాన్ని పునరుద్ధరించాలని దీక్షలు

దీక్షలో పాల్గొన్న నాయకులు

ప్రజాశక్తి - మంగళగిరి : బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ మాల మహానాడు ఆధ్వర్యంలో మంగళగిరిలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద చేపట్టిన రిలే దీక్షలు ఆదివారం నాటికి రెండో రోజు చేరుకున్నాయి. ఈ రిలే దీక్షల నిర్వాహకులు, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది గుర్రం రామారావు ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 256 స్కూల్స్ నందు 50 వేలమంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు చదువుకుంటున్నారని ఈ పథకాన్ని గత వైసిపి ప్రభుత్వం రద్దు చేసిందని విమర్శించారు. ఈ పథకం రద్దు వలన పేద విద్యార్థులు విద్యకు దూరమయ్యారన్నారు. రాష్ట్ర హైకోర్టు దృష్టికి తీసుకెళ్లగా దీని కొనసాగించాలని చెప్పడం,ఆ తర్వాత ప్రభుత్వం సుప్రీంకోర్టు వెళ్లటం దీనిపై ప్రభుత్వానికి మొట్టికాయలు వేస్తూ కొనసాగించాలని చెప్పిందని ఈ పథకాన్ని అమలు చేస్తూ జీవో ఎంఎస్ 61 రిలీజ్ చేశారని రామారావు తెలిపారు. ఇప్పటికే స్కూల్స్‌లో అడ్మిషన్ జరిగి తరగతులు నిర్వహిస్తున్నారని ఎన్నికల సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విన్నవించగా అధికారంలోకి రాగానే చేస్తామని హామీ ఇచ్చారన్నారు.ఇచ్చిన హామీని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని గుర్రం రామారావు డిమాండ్ చేశారు. ఈ అవైలబుల్ స్కూల్స్ పథకాన్ని పునరుద్ధరించి విద్యా సంవత్సరం నష్టపోకుండా తక్షణమే పరిపాలన నిర్ణయం తీసుకొని విద్యార్థులకు అడ్మిషన్ కల్పించాలని ఆయన అన్నారు. రెండవ రోజు దీక్షలో గుర్రం రామారావు, దగాని రంజిత్, పిల్లి ఉదయభాస్కర్ కూర్చున్నారు. దీక్షలకు రైల్వే కోడూరు మాల మహానాడు అధ్యక్షురాలు ఎద్దల వెంకటేశ్వరమ్మ, లాం ప్రదీప్ , శ్రీకాంత్, తురిమెళ్ల రాజు, కొత్తూరు ప్రసాద్, దార్ల గంగరాజు దగాని శ్రీను, దగ్గుపాటి చిట్టిబాబు, గుర్రం ప్రకాష్, పీఎస్ కుమార్. అరుణ తదితరులు మద్దతు తెలియజేశారు.

కార్పొరేట్లకు అనుకూలంగా కేంద్ర బడ్జెట్

ప్రజాశక్తి - మంగళగిరి : కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ పేద, అట్టడుగు వర్గాలకు ఆశని పాతంగా, కార్పొరేట్లకు అనుకూలంగా ఉందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ విమ ర్శించారు. మంగళగిరి పట్టణంలో సిపిఐ కార్యాలయంలో ఆదివారం ఏరియా సమితి సమావేశంలో ఆయన మాట్లాడారు. బడ్జెట్లో పెరుగుతున్న ధరలు తగ్గించే విధంగా కాకుండా పెరిగే విధంగా కేటాయింపులు జరిగాయన్నారు. దేశంలో పెరుగు తున్న నిరుద్యోగం అరికట్టేందుకు నిధులు కేటాయించడం లేదన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు కనీస ఊరట కూడా కలిగించే విధంగా బడ్జెట్ సమావేశాల్లో చర్చించలేదన్నారు. అమరావతి రాజధాని నిర్మాణానికి ప్రత్యక్ష నిధులు కేటాయించకుండా ప్రపంచ బ్యాంకు నుండి అప్పులు కేటాయిస్తూ కేంద్రం మోసం చేసిందని ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కార్యక్రమంలో సిపిఐ మంగళగిరి నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు సిపిఐ నియో జకవర్గ సహాయ కార్యదర్శులు యార్లగడ్డ వెంకటేశ్వరరావు, కంచర్ల కాశయ్య, మండల కార్యదర్శి జాలాది జాన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

గంగానమ్మ గుడిలో ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-తాడేపల్లి : తాడేపల్లి బోసుబొమ్మ సెంటర్లో ఇటీవల పునర్నిర్మాణం అయిన గంగానమ్మ గుడిలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి పొంగళ్లు సమర్పించారు. ఈ కార్యక్రమంలో దొంతిరెడ్డి సాంబిరెడ్డి, మేకా శ్రీధర్‌రెడ్డి, చింతా శ్రీరామ్, పలగాని నాగబాబు, పలగాని గాంధీ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నేత్ర పరీక్ష నిర్వహిస్తున్న డాక్టర్ మోహన్ రావు

120 మందికి కంటి పరీక్షలు

ప్రజాశక్తి-చల్లపల్లి : కొల్లిపర శివ పార్వతి జ్ఞాపకార్థం కుటుంబ సభ్యుల ఆర్థిక సౌజన్యంతో వాసవి క్లబ్ ఆఫ్ చల్లపల్లి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత నేత్ర చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో నేత్ర వైద్యులు బొగ్గవరపు మోహనరావు 120 మందికి కంటి పరీక్షలు చేసి, వారిలో 30 మందిని ఉచిత ఆపరే షన్లకు ఎంపిక చేశారు. వీరికి మంగళవారం విజయవాడలోని అమరావతి కంటి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఉచిత ఆపరేషన్లు చేస్తారని వైద్యులు తెలిపారు. క్లబ్ అధ్యక్షురాలు మాజేటి అమరవాణి, దింటకుర్తి జ్యోతి, జయలక్ష్మి, పద్మేశ్వరావు, కుసుమ, రాములు, రత్నం, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

బోనాల జాతర

ప్రజాశక్తి-పెదపారుపూడి : మండలంలోని మోపరు గ్రామంలో గంగానమ్మ తల్లి బోనాల జాతర అత్యంత వైభవంగా ఆదివారం జరిగింది. సుమారు 150 మంది మహిళలు నెత్తిపై బోనాలు పెట్టుకుని గ్రామంలో వీధి వీధి తిరిగారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ బోయిన శివయ్య మాట్లాడుతూ గ్రామవంలో గత ఐదు సంవత్సరాల నుంచి తెలంగాణ చేసే విధంగా గంగానమ్మ తల్లికి బోనాలు సమర్పిస్తున్నామన్నారు. అనంతరం అన్న సమారాధన నిర్వహించారు.

జర్నలిస్టుల హెల్త్ ఇన్సూరెన్స్‌కు శ్రీనివాస్ ఆర్థిక సహకారం

ప్రజాశక్తి-అవనిగడ్డ : నియోజకవర్గంలోని అక్రిడేషన్ ఉన్న జర్నలిస్టులకు హెల్త్ ఇన్సూరెన్స్, అక్రిడేషన్ లేని జర్నలిస్టులకు యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ చెల్లించేందుకు ప్రముఖ పారిశ్రామికవేత్త విక్కు ర్తి శ్రీనివాస్ ముందుకు రావడంతో ఆయనకు అవనిగడ్డ ప్రెస్ క్లబ్ తరఫున జర్నలిస్టులు కతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల హెల్త్ ఇన్సూరెన్స్ గురించి ఆదివారం మాట్లాడుకునేందుకు అవనిగడ్డ ప్రెస్ క్లబ్ లో ప్రత్యేక సమావేశం జరిగింది. నియోజకవర్గ స్థాయిలో జర్నలిస్టులకు హెల్త్ ఇన్సూరెన్స్ కు సంబంధించి ఆర్థిక సహాయం చేయాలని జర్నలిస్టులు శ్రీనివాసును కోరడంతో అందుకు ఆయన సుముఖత వ్యక్తం చేశారు. దీనితో ఆయనకు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అప్పికట్ల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి పుట్టి శ్రీనివాసరావు, కార్యవర్గ సభ్యులు గడ్డిపాటి సుధీర్ బాబు, కోట సుబ్బారావు, అలపర్తి గోపాలకష్ణ, ఆర్ సుబ్రహ్మణ్యేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

బుద్ధప్రసాద్‌కు సత్కారం

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డలో ప్రముఖ వైద్యులు డాక్టర్ కోట శ్రీహరి రావు హత్య కేసును సిబిసిఐడికి అప్పగించడం పట్ల జనసేన సీనియర్ నాయకులు శ్రీహరిరావు బావమరిది బచ్చు వెంకట్నాథ్ ప్రసాద్ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ ను సత్కరించారు. శ్రీహరి రావు చంపబడి నాలుగు సంవత్సరాలు అయినప్పటికీ ఆయన హత్య కేసును పోలీసులు ఛేదించలేకపోయారని, అధికారంలోకి రాగానే డాక్టర్ శ్రీహరి రావు కేసు విచారణకు వచ్చేలాగా కషి చేస్తానని బుద్ధ ప్రసాద్ పలుమార్లు తెలిపారు. ఆయన చెప్పిన విధంగానే సిబిసిఐడి విచారణకు ఆదేశించేలా కృషి చేసినందుకు బుద్ధ ప్రసాద్‌ను సత్కరించారు.

ఎన్ఐఐటి యూనివర్సిటీలో ప్రవేశానికి అడ్మిషన్లు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఎన్ఐఐటి యూనివర్సిటీలో అత్యాధునిక కెరీర్ ప్రోగ్రామ్‌లలో ప్రవేశానికి పరిమిత సీట్లు అందుబాటులో ఉన్నాయని యూనివర్సిటీ ప్రతినిధి కె.ఈశ్వరన్ ఒక ప్రకటనలో తెలిపారు. అడ్మిషన్ల ప్రక్రియ త్వరలో ముగియనుందని అన్నారు. రాష్ట్ర కౌన్సెలింగ్‌లో తాము కోరుకున్న విభాగంలో సీటు పొందని అభ్యర్థులు తమ ప్రాధాన్య విభాగంలో సీటును పొందే అవకాశం ఉందని తెలిపారు. గరిష్టంగా 100 శాతం మెరిట్ ఆధారిత స్కాలర్‌షిప్‌లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్‌లో బిటెక్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్‌లో బిటెక్, సైబర్ సెక్యూరిటీలో బిటెక్, బయో టెక్నాలజీలో బిటెక్, మూడు సంవత్సరాల బిబిఎ, నాలుగు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ మాస్టర్స్ ఇన్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ అడ్మిషన్లు ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్‌లో బిటెక్‌లను కూడా ఎంచుకోవచ్చన్నారు.

శామ్‌సంగ్ నూతన ఏసీల ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన శాంసంగ్, చిల్డ్ వాటర్ ఇండోర్ కేటగిరీలో కొత్త విండ్-ఫ్రీ ఎయిర్ కండిషనర్‌లను ఆవిష్కరిస్తున్నట్లు సంస్థ సీనియర్ బిజినెస్ డైరెక్టర్ అగర్వాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కొత్త శ్రేణిలో విండ్-ఫ్రీ, 360 డిగ్రీ బ్లేడ్‌లెస్ టెక్నాలజీని చిల్డ్ వాటర్ ఆధారిత క్యాసెట్ యూనిట్ల లో కలిగి ఉంది. అన్నారు. ఇది వినియోగదారులకు డైరెక్ట్ కోల్డ్ డ్రాఫ్ట్ అసౌకర్యం లేకుండా అత్యుత్తమ కూలింగ్ అనుభవాన్ని అందించడానికి రూపొందించారు. 'చిల్డ్ వాటర్ ఫ్యాన్ కాయిల్ యూనిట్లు నిశ్శబ్దంగా పనిచేస్తున్నప్పుడు వేగవంతమైన వేగంతో ఉన్నతమైన చల్లదనాన్ని అందిస్తాయన్నారు.. కూలింగ్ యూనిట్లు పెద్ద ప్రదేశాలకు అత్యంత సముచితమైనవని, ఎయిర్‌ఫ్లో సిస్టమ్‌లను మరింత అధునాతనంగా చేస్తూ అందరికీ అందుబాటులోకి వచ్చేందుకే తమ ప్రయత్నం" అని అన్నారు.

టివిఎస్ అపాచీ ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రముఖ వాహన సంస్థ టివిఎస్ తన అపాచీ ఆర్టీఆర్ 160 4వీ , 2వీ మోటార్ సైకిల్లోని లేటెస్ట్ అల్ న్యూ ఫుల్ బ్లాక్ వర్షన్‌ను విజయవాడ బెంజ్ సర్కిల్‌లో కాసా టీవీఎస్ షోరూంలో శనివారం లాంచ్ చేసింది. ఈ సందర్భంగా షోరూం మేనేజర్ సతీష్ మాట్లాడుతూ బైక్ ప్రారంభ ధర ఎక్స్ షోరూం రూ.1.19 లక్షలుగా నిర్ణయించినట్లు తెలిపారు. ద్విచక్రవాహనాలను విడుదల చేస్తోన్న సంస్థల్లో టివిస్ అగ్రగామిగా ఉన్న కంపెనీ అన్నారు. ఈ సంస్థ నుంచి అపాచీ మోడల్ ఎంతో విజయం సాధించటంతో పాటు ప్రీమియం మోటార్ సైకిల్స్ అమ్మకాల్లో కూడా మొదటి స్థానంలో వుంది అని తెలిపారు. ఆర్టీఆర్ 160 4వీ డ్రమ్ వేరియంట్ 145 కేజీల బరువుంటే..160 2వీ వేరియంట్ 137 కేజీల బరువుందని తెలిపారు. ఈ సరికొత్త టివిఎస్ అపాచీ ఆర్టీఆర్ 160 4వీ మోటార్ సైకిల్లో ఆల్ న్యూ బ్లాక్ మోడల్ 159.7సీసీ సింగిల్ సిలీండర్ ఆయిల్ కూల్డ్ ఇంజిన్ ను కలిగి ఉంది అన్నారు. అంతేకాకుండా ఈ సరికొత్త అపాచీ మోటార్ సైకిల్ 5-స్పీడ్ స్టాండార్డ్ గేర్ బాక్స్ వ్యవస్థతో పనిచేస్తుంది. అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు రోనాల్డో (ఏరియా సర్వీస్ మేనేజర్), అనిల్ (ఏరియా టెర్రిటరీ మేనేజర్) సునీల్ (ఏరియా టెర్రిటరీ మేనేజర్) తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రతతో హెపటైటిస్ ఏ నియంత్రణ

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : ఇటీవలి కాలంలో వైరల్ హెపటైటిస్, ముఖ్యంగా హెపటైటిస్ ఏ బారిన పడిన పిల్లల సంఖ్య గణనీయంగా పెరిగిందని ప్రముఖ శిశువైద్యుడు వ్యాక్సిన్ నిపుణుడు డాక్టర్ సూర్య నారాయణ ఎన్.పేర్కొన్నారు. హెపటైటిస్ ఏ దినోత్సవం సందర్భంగా ఆదివారం జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెపటైటిస్ ఏ అత్యంత ప్రమాదకరమైన కాలేయ సంక్రమణ వ్యాధి అని, ప్రధానంగా కలుషితమైన ఆహారం లేదా నీటి వినియోగం ద్వారా వ్యాపిస్తుందన్నారు. పారిశుధ్య, పరిశుభ్రత పద్ధతులు పాటించకపోవడం చేత వర్షాకాలంలో ఈ కేసులు తరచుగా తీవ్రతరం అవుతాయన్నారు. వ్యక్తులు, ప్రత్యేకించి హాస్టళ్లలో నివసించేవారు లేదా తరచుగా బయట భోజనాలు చేసేవారు వైరస్ బారిన పడే అవకాశం ఉందన్నారు. 'రుతుపవనాల ప్రారంభంతో, కలుషితమైన నీటి వనరులతో పాటు పరిశుభ్రత పరంగా రాజీ పడటం కారణంగా హెపటైటిస్ ఏ కేసులు పెరుగుతున్నాయన్నారు. తాము తరచుగా చూస్తున్నామని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండటం, తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సరైన పరిశుభ్రత పద్ధతులను పాటించడం, అవసరం అని తెలిపారు. తినడానికి ముందు, టాయిలెట్ ఉపయోగించిన తర్వాత సబ్బు, నీటితో చేతులు కడుక్కోవడం వంటివి హెపటైటిస్ ఏ బారిన పడే ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించగలవని అన్నారు. హెపటైటిస్ ఏ బారిన పడకుండా టీకాలు వేయడం, అత్యంత ప్రభావవంతమైన నివారణ చర్యగా నిలుస్తుందన్నారు. ఈ టీకా, ఒకే షాట్‌లో ఇవ్వబడుతుందని, ఇది సురక్షితమైనదని, అత్యంత ప్రభావవంతమైనదని, వైరస్ నుండి దీర్ఘకాలిక రక్షణను అందిస్తుందని అన్నారు. ఈ టీకా సాధారణంగా పిల్లలందరికీ 12 నెలల్లో ఇవ్వబడుతుందని అన్నారు. ఒకవేళ ఆ సమయంలో తగిన మోతాదు ఇవ్వనిపక్షంలో క్యాచ్-అప్ టీకా గురించి తల్లిదండ్రులు తమ శిశువైద్యుని సంప్రదించాలని సూచించారు.

కేంద్ర బడ్జెట్ ప్రతులు దహనం

బడ్జెట్ ప్రతులు దహనం చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - తిరువూరు : కేంద్ర ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్మికవర్గాన్ని అసలేమీ పట్టించుకోలేదని, పూర్తిగా పెట్టుబడిదారులకు అనుకూలమైన బడ్జెట్ ఉందని సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.వెంకటేశ్వరరావు, ఎన్.సిహెచ్.శ్రీనివాస్ ఆరోపించారు. కార్మిక, ప్రజా వ్యతిరేక బడ్జెట్‌కు నిరసనగా సిఐటియు ఆధ్వర్యంలో ఆదివారం తిరువూరు బోసుబొమ్మ బస్‌స్టాప్ సెంటర్లో బడ్జెట్ ప్రతులను నాయకులు సిఐటియు కార్యకర్తలు దహనం చేశారు. ఈ సందర్భంగా వారిరువురు మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ ఉత్త మాటల గారడీగానే ఉందని, కీలకమైన రంగాలకు తగిన కేటాయింపులు లేవని అన్నారు. ధరల పెరుగుదలకు కారణమై, సామాన్యుల దైనందిన జీవితాన్ని అతలాకుతలం చేస్తున్న ద్రవ్యోల్బణాన్ని అరికట్టడానికి ఏ చర్యలూ ప్రకటించలేదన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్తలను, ఉపాధి పథకం ఫీల్డ్ అసిస్టెంట్లను, మధ్యాహ్న భోజనం కార్మికులను, వివిధ ప్రభుత్వ కార్యాలయంలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులను తొలగించాలని ప్రయత్నాలు చేస్తుందని, ఇప్పటికే అక్కడక్కడ వేధింపులకు గురి చేస్తున్నారని వెంకటేశ్వరావు శ్రీనివాస్ ఆరోపించారు. దేనికి స్వస్తి చెప్పకపోతే గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వాన్ని కూడా పడుతుందని వారు హెచ్చరించారు. సుందర విజ్ఞాన కేంద్రంలో పాటు రెండు రోజుల పాటు నిర్వహించిన సిఐటియు ఎన్టీఆర్ జిల్లా విద్యా వైజ్ఞాని తరగతులు ఆదివారంతో ముగించాయి. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి ఎం.శ్రీనివాస్, సీనియర్ నాయకులు పిల్లి నరసింహారావు, ఎం.ఎన్.పాత్రుడు, జిల్లా నాయకులు ఎన్‌సిహెచ్.సుప్రజ, ఏ.కమల, ఎం.సోమేశ్వరరావు, కె.దుర్గారావు, ఇ.వి.నారాయణ, సిహెచ్.సుధాకర్, ఎం.మహేష్, తిరువూరు మండల నాయకులు బి.వెంకటేశ్వరరావు, ఎ.రవి, ఎస్వీ.భద్రం, ప్రజా సంఘాల నాయకులు మేకల నాగేంద్రప్రసాద్, పంతంగి శ్రీనివాసరావు, సాంబారు వెంక టేశ్వర్లు, ప్రజానాట్య మండలి కళాకారులు తదితరులతో పాటు వివిధ యూనియన్లకు చెందిన కార్మికులు పాల్గొన్నారు.

హక్కుల సాధనకు ఐక్యంగా ఉండాలి

సమావేశంలో మాట్లాడుతున్న ముట్టే శ్రీరామచంద్రరావు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : పద్మశాలి సంఘ సభ్యుల ఐక్యతతోనే హక్కులు సాదించుకోవచ్చని పద్మశాలి సంఘా ప్రతినిధులు ముట్టే శ్రీరామచంద్రరావు, మెరువ వేంకటేశ్వరరావు, కౌతవరపు ప్రసాద్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 26 జిల్లాల నుంచి పద్మశాలి సంఘాల రాష్ట్ర స్థాయి ప్రతినిధులు స్థానిక బందర్ రోడ్‌లోని బసవ పున్నయ్య భవన్‌లో ఆదివారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పద్మశాలి సామాజిక వర్గనికి చెందిన అన్ని పార్టీలకు చెందిన ఎంఎల్ఎలు, ఎమ్మెల్సీలు, జిల్లా గ్రామ వార్డు ప్రతినిధులుగా వ్యవహరిస్తున్న, వ్యవహరించిన, సంఘ నాయకులు గ్రామ పెద్దలు ముఖ్య నాయకులు 300 మంది ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మశాలి వర్గానికి చెందిన అందరిని ఏకతాటిపై నడిపించి ఒకే సంఘం ఏకగ్రీవంగా ఏర్పడి ఐక్యతతో సామాజిక న్యాయం, ఆర్థిక న్యాయం, రాజకీయ న్యాయం సాధనే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. పద్మశాలీకి జనాభా నిష్పత్తి ప్రకారం చేకూరేల హక్కులు సాధించుకునే దిశగా కార్యాచరణ నిర్ణయించేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. పద్మశాలి సామాజిక వర్గాన్ని ఓటు బ్యాంకుగా చూసినప్పటికీ అన్ని పార్టీల నుంచి సమన్యాయం జరిగేలా, అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లేలా అనేక విషయాలు కార్యచరణ చేసుకొని ముందుకు వెళ్తామని, అన్నారు. ప్రభుత్వానికి అన్ని పార్టీల వారికి పద్మశాలి సామాజిక వర్గానికి సమన్యాయం పాటించాలని సూచిస్తూ, పార్టీలో ఉన్న పద్మశాలి వర్గానికి చెందిన నాయకులు ఎవరి బాధ్యత వారు విస్మరించొద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సింగరి సంజీవ్ కుమార్, గంజి చిరంజీవి, సంఘ పెద్దలు వైకే, పద్మశాలి ఇంటర్నేషనల్ అధ్యక్షులు స్వర్గం పుల్లారావు ఇతర ముఖ్యులు పాల్గొన్నారు.

వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు

నందిగామలో వాహనాలు తనిఖీ

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ గాంధీ సెంటర్లో నందిగామ డివిజన్ ఎసిపి రవి కిరణ్ ఆదేశాల మేరకు సిఐ హనీష్ ఆధ్వర్యంలో ఆదివారం ఎస్ఐ పండు దొర వాహనాల తనిఖీలు నిర్వహించారు. ద్విచక్ర వాహనాలను నడుపుతున్న మైనర్లను సెల్‌ఫోన్ డ్రైవింగ్ చేస్తున్న ద్విచక్ర వాహనదారులను గుర్తించి జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

దుర్గమ్మకు పోలీసు శాఖ తరపున సారె

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మకు పోలీస్ శాఖ తరపున సారెను నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు ఆదివారం సమర్పించారు. నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖర్ బాబు దంపతులు పోలీస్ శాఖ అధికారులు, సిబ్బంది, వారి కుటుంబసభ్యులతో కలిసి ఆలయానికి విచ్చేశారు. వారికి ఆలయ ఇఒ కె.ఎస్.రామారావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ కమిషనర్ దర్శనం చేసుకొని సారె సమర్పించారు. అనంతరం ఆలయ వేదపండితులు, అర్చకులు వీరికి వేదాశీర్వచనం చేయగా ఇఒ ప్రసాదం, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ ఆలయ ఇఒను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిసిపిలు గౌతమి శాలి, ఉదయరాణి, హరికృష్ణ, అడిషనల్ డిసిపిలు, ఎసిపిలు, పశ్చిమ ఎసిపి మురళీకృష్ణారెడ్డి, వన్‌టౌన్ సిఐ దుర్గ శేఖర్ రెడ్డి, ఎస్ఐ సతీష్, రమ్య, సిబ్బంది పాల్గొన్నారు.

నకిలీ విడిభాగాలపై పియాజియో అవగాహన

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : తమ కస్టమర్ల ప్రయోజనాలను పరిరక్షించడంతో పాటు బ్రాండ్ చిత్తశుద్ధిని చూపే నిర్ణయాత్మక చర్యగా, పియాజియో ఇండియా విజయవాడలో నకిలీ పియాజియో విడిభాగాలపై అవగాహన కల్పిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ మేరకు ఆదివారం ప్రకటన విడుదల చేశారు. వినియోగదారుల భద్రత, ఉత్పత్తి విశ్వసనీయత ప్రధాన ప్రాధాన్యతలుగా, నకిలీ విడిభాగాల సమస్యపై కఠినమైన, చట్టపరమైన చర్యలకు పియాజియో కృషి చేస్తోందన్నారు. నకిలీ ఉత్పత్తులు వినియోగించడం వలన కలిగే నష్టాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.